## రిపోర్టర్లు కావలెను

ఎప్పటికప్పుడు వాస్తవ కథనాలను అందిస్తూ అనతికాలంలోనే ప్రజాదరణ పొందిన'తొలి ఆకాంక్ష' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో పని చేయడానికి జిల్లాల వారిగా బ్యూరోలు, నియోజకవర్గాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, మండల వారిగా కంట్రిబ్యూటర్లు కావలెను.

సెల్ :8333818121.9908333465

మీ బయోడేటా పై నంబర్లకి వాట్సాప్ ద్వారా పంపగలరు



# తొలి ఆకాంక్ష

TGTEL/25/A1964

akankshanews.com

తెలుగు సంచలన దిన పత్రిక



## రిపోర్టర్లు కావలెను

పాఠకులకు అండగా,ప్రశ్నించే గొంతుకగా, ప్రజా చైతన్యమే లక్ష్యంగా మాతవంగా ప్రారంభమైన 'తొలి ఆకాంక్ష' దినపత్రికలో పనిచేయడానికి కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల, మంచిర్యాల,ఖమ్మం, ఆసిఫాబాద్,ఆదిలాబాద్,జగిత్యాల,జయశంకర్ భూపాలపల్లి,కామారెడ్డి, ములుగు, రంగారెడ్డి,భద్రాద్రి కొత్తగూడెం,జోగులాంబ గద్వాల,మహబూబ్‌నగర్,నాగర్‌కర్నూల్, మెదక్, వల్గొండ,నిర్మల్, నారాయణపేట,సూర్యాపేట,వికారాబాద్,వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి,హన్మకొండ జిల్లాలో పని చేయడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా

స్టాఫ్ రిపోర్టర్లు / మండల / నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను

Contact Number : 9908333465.8333818121




ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక : 98 ఎడిటర్ :పెనుగొండ సతీష్ మంగళవారం 25 నవంబర్ 2025 పేజీలు 8 వెల 5.00


### ప్రధాన న్యాయమూర్తిగా

# జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణం

- ప్రమాణం చేయించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- హాజరైన పలుదేశాల న్యాయమూర్తులు





(ఆకాంక్ష న్యూస్)

న్యూఢిల్లీ, నవంబరు 24 : భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో సోమవారంనాడు జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయన చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఆదివారంనాడు పదవీ విరమణ చేసిన సీజేఐ బిఆర్ గవాయ్ స్థానంలో జస్టిస్ సూర్యకాంత్ బాధ్యతలు స్వీకరించారు. 2027 ఫిబ్రవరి 9వ తేదీ వరకూ ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. సీజేఐగా బాధ్యతలు చేపట్టిన తొలి హరియాణా వాసిగా జస్టిస్ సూర్యకాంత్ రికార్డు సృష్టించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో

2లో





### అన్ని రంగాల్లో

# పిల్లలు రాణించాలి

- చదువుతోనే ఉజ్వల భవిష్యత్
- కొడంగల్‌లో రూ.5వేల కోట్లతో ఎడ్యుకేషన్ క్యాంపస్
- తెలంగాణ నోయిడాగా కొడంగల్ అభివృద్ధి
- అభివృద్ధికి ప్రజలంతా అండగా నిలవాలి
- గతంలో ఎవరు సిఎం ఉన్నా కొడంగల్‌ను పట్టించుకోలే
- సొంత నియోజకవర్గం పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి



(ఆకాంక్ష న్యూస్)

కొడంగల్, నవంబరు 24 : మన పిల్లలు అన్ని రంగాల్లో రాణించాలని, అత్యున్నత స్థానంలో ఉండాలన్నదే తన ఆకాంక్ష అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ నోయిడాగా కొడంగల్ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతాం అన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి ఉన్నా

2లో

### జిహెచ్‌ఎంసి ఎన్నికలకు

# సిద్ధంగా ఉండాలి

- కౌన్సిల్ సమావేశంలో సమస్యలపై పోరాడాలి
- గ్రేటర్ కార్పోరేటర్లకు కెటిఆర్ దిశానిర్దేశం





(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్ 24 : జీహెచ్‌ఎంసీ ఎన్నికలు ఎప్పుడు పెట్టినా సిద్ధంగా ఉండాలనిబీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. అలాగే మంగళవారం జరిగే కౌన్సిల్ సమావేశంలో బల్దియాలోని సమస్యలు ప్రస్తావించాలన్నారు. ప్రభుత్వ వైఫల్యాలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, పారిశ్రామిక భూముల అమ్మకంపై నిలదీయాలని సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ నేతలతో కేటీఆర్ సమావేశమయ్యారు. జీహెచ్‌ఎంసీ పరిధిలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, మాజీ ప్రజా ప్రతినిధులతో తెలంగాణ భవన్‌లో భేటీ అయ్యారు. మంగళవారం జరుగనున్న గ్రేటర్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అనుసరించాల్సిన వ్యూహం, జీహెచ్‌ఎంసీ

2లో



### ప్రభుత్వాసుపత్రుల్లో

# సౌకర్యాలు మృగ్యం

- వసతుల కల్పనకు కేంద్రం చర్యలు
- సక్రమంగా వినియోగించుకోని రాష్ట్ర ప్రభుత్వం
- జమ్మికుంటలో ఆధునిక వైద్య పరకరాలు ప్రారంభించిన బండి

(ఆకాంక్ష న్యూస్)

కరీంనగర్,నవంబరు 24 : పేద ప్రజలు అత్యవసర చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రులను విశ్వసించి వస్తారని, ఆ నమ్మకాన్ని పెంపొందించే దిశలో కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని బండి సంజయ్ తెలిపారు. అయితే రాష్ట్ర

2లో

# రైతును విస్మరించిన కాంగ్రెస్ సర్కార్

- రెండేళ్లలో 720 మంది రైతుల ఆత్మహత్య
- కవిత తనపై ఎందుకు విమర్శలు చేస్తోందో
- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆగ్రహం



(ఆకాంక్ష న్యూస్)

వనపర్తి,నవంబరు 24 : రైతుల విషయంలో రేవంత్ రెడ్డి సర్కార్ పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మండిపడ్డారు. మరికొద్ది రోజుల్లో ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటై రెండు ఏళ్లు పూర్తి చేసుకోబోతోందని.. ఈ కాలంలో 720 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. సోమవారం వనపర్తిలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ 10 శాతం పనులు పూర్తి చేస్తే అయిపోతుందని.. కానీ పాలమూరు బిడ్డ సీఎం రేవంత్ ఎందుకు స్పందించడం లేదని వ్యంగ్యంగా పేర్కొన్నారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపకుండా తనపై దుర్భాషలాడడం ఎంత వరకు సమంజసమన్నారు. తాను ఒక్కసారి కూడా కవితపై పల్లెత్తు మాట అనలేదని తెలిపారు. డూప్లికేట్ కాంగ్రెస్ వాళ్లు తనపై సోషల్ మీడియాలో కావాలనే బ్లేమ్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కవిత ఎవరిని సంతోషపెట్టాలని

2లో

### నిరంజన్ రెడ్డి

# అవినీతితోనే ఓడారు

- ఫామ్‌హౌజ్‌లు కట్టుకుని పార్టీకి చెడ్డపేరు
- మాజీమంత్రిపై జాగృతి అధ్యక్షురాలు కవిత ఫైర్



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబరు 24 : బిఆర్ఎస్ నేత, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మాజీ మంత్రి చేసిన అవినీతికి వనపర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు కోలుకోలేని దెబ్బపడిందని వ్యాఖ్యలు చేశారు. ఆయన మూడు నాలుగు ఫామ్‌హౌస్‌లు కట్టుకున్నారని.. చెప్ప లేనంత అవినీతికి పాల్పడ్డారని ఆరోపిం చారు. ఎమ్మార్వో ఆఫీస్‌ను కాల్చేస్తే కూడా ప్రజలు ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారని.. ఎదురు తిరిగిన 32 మందిపై పోలీసులు కేసులు నమోదు చేసి జైలుకు పంపారంటూ మాజీ మంత్రిపై ఫైర్

2లో

### నేడు రూ. 300.40 కోట్ల వడ్డీలేని

# రుణాలను పంపిణీ

- 3 లక్షల 50 మహిళా స్వయం సహాయక సంఘాలకు లబ్ది
- అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో నేరుగా పంపిణీ
- ఇందిరమ్మ చీరల నాణ్యతపై సర్వత్రా హర్షం
- జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో భట్టి



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్ 24 : రాష్ట్రంలోని 3 లక్షల 50 మహిళా స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ. 300.40 కోట్ల వడ్డీలేని రుణాలను రేపు పంపిణీ చేయనున్నట్టు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలియచేసారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ చీరెల పంపిణీ పురోగతి, రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గాల్లో వడ్డీలేని రుణాల పంపిణీ అంశంపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సి.ఎస్ రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. రాష్ట్ర పంచాయితీ రాజ్, మహిళా సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ములుగు జిల్లా నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

2లో

### మహిళా స్వయం సహాయక సంఘాలకు

# 304 కోట్లు

- విడుదలకు ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- అధికారులతో డిప్యూటి సిఎం వీడియో కాన్ఫరెన్స్



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబరు 24 : రాష్ట్రంలో మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇప్పటికే మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించింది. తాజాగా మహిళా స్వయం సహాయక సంఘాలకు తెలంగాణ ప్రభుత్వం మరో శుభవార్త చెప్పింది. ఈ మహిళా సంఘాలకు రూ. 304 కోట్ల వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం విడుదల చేసింది. 3,57,098 గ్రామీణ మహిళా స్వయం సహాయక సంఘాల ఖాతాల్లో ఈ నిధులను జమ చేసింది. సోమవారం హైదరాబాద్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క ఆధ్వర్యంలో జిల్లా డీఆర్‌డీఏ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా ఈ నిధులను మహిళలకు అందచేయనున్నారు. నియోజకవర్గాల వారీగా కార్యక్రమం జరుగుతుందని డిప్యూటి సిఎం భట్టి వెల్లడించారు. ములుగు జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి సీతక్క.. ఏటూరు నాగారం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా పక్షపాతి అని తెలిపారు.ఆడబిడ్డలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు వేల కోట్ల రూపాయల నిధులను సమకూరుస్తున్నామని చెప్పారు. మహిళా సంఘాలకు వడ్డీ భారం లేకుండా ప్రభుత్వమే వాటిని చెల్లిస్తోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం మహిళా సంఘాలకు రూ. 3,500

2లో

# బిసి రిజర్వేషన్లపై కాంగ్రెస్ ద్రోహం

- బిఆర్ఎస్ నేతల సమావేశంలో కెటిఆర్ వెల్లడి



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్ 24 : బీసీ రిజర్వేషన్ల అంశంతో పాటు

2లో

# అన్ని రంగాల్లో పిల్లలు రాణించాలి



మొదటిపేజీ తరువాయి

ఇటువైపు చూడలేదని, అందుకే మీరిచ్చిన ఈ అవకాశంతో కొడంగల్‌ను తీర్చిదిద్దబోతున్నానని అన్నారు. అభివృద్ధితో వెళతున్న తనకు మీ ఆశర్వాదంతో మద్దతు పలకాలన్నారు. రాబోయే కొన్ని నెలల్లో కొడంగల్ రైల్వే పనులు ప్రారంభ మవుతాయి. నియోజకవర్గంలో సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేయబోతున్నాం అని అన్నారు. కొడంగల్‌లో ఏ విద్యార్థీ ఆకలితో ఉండకూడదన్న లక్ష్యంతో ఏర్పాట్లు చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో 28 వేల మందికి ఉదయం అల్పాహారం అందిస్తున్నామన్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో 5 వేల మంది విద్యార్థులు పెరిగారని చెప్పారు. సొంత నియోజకవర్గం కొడంగల్ పర్యటనకు వెళ్లిన రేవంత్ రెడ్డి.. అక్కడి అక్షయపాత్ర ఫౌండేషన్ కిచెన్‌ను పరిశీలించారు. మిడ్‌డే మీల్స్ కిచెన్ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. జీవితాల్లో మార్పు రావాలంటే పిల్లల్ని చదివించాలన్నారు. కొడంగల్‌లో రూ.5వేల కోట్లతో ఎడ్యుకేషన్ క్యాంపస్ నిర్మిస్తున్నాం. రాష్ట్రంలో తొలి సైనిక్ స్కూల్‌ను ఇక్కడే ఏర్పాటు చేయబోతున్నాం. 16 నెలల్లోగా కొడంగల్‌ను అంతర్జాతీయ ఎడ్యుకేషన్ హబ్‌గా తయారు చేస్తాం అని ప్రకటించారు. మహిళలు ఆత్మగౌరవంతో బతికేందుకు కృషి చేస్తున్నాం. రాష్ట్రంలోని ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నాం. వెయ్యి ఆర్టీసీ బస్సులకు వారిని యజమానులుగా చేశాం. సోలార్ పవర్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులకు కూడా యజమానులను చేశాం అని వెల్లడించారు. అదానీ, అంబానీలతో పోటీపడేలా వారిని ప్రోత్సహిస్తున్నాం. మహిళా సంఘాల ఉత్పత్తులు అమెజాన్‌లో అమ్ముకునేలా ఏర్పాట్లు చేస్తున్నాం అని అన్నారు. మూడు నెలల్లో కొడంగల్‌లోని ప్రతి గ్రామానికి కృష్ణా నీళ్లు అందిస్తాం. లగచర్ల పారిశ్రామికవాడకు అంతర్జాతీయస్థాయి గుర్తింపు తీసుకొస్తాం.త్వరలో సర్పంచ్ ఎన్నికలు రాబోతున్నాయి. 3, 4 రోజుల్లో సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉంది. అభివృద్ధికి మద్దతుగా ఉండేవారిని సర్పంచ్‌లుగా ఎన్నుకోవాలని రేవంత్ పిలుపునిచ్చారు. ప్రజలకు కోట్ల రూపాయలు ఇవ్వలేనని.. పిల్లలకు అంతకంటే విలువైన చదువు చెప్పించగలనని అన్నారు. చదువు జీవితాలను ఉన్నత స్థాయికి తీసుకెళ్తుందని అన్నారు. అందులో భాగంగా కొండంగల్ లో 5 వేల కోట్ల రూపాయలతో ఎడ్యుకేషన్ క్యాంపస్ నిర్మించుకున్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సిఎం పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంతో కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధి పనులకు కొత్త ఊపు వచ్చింది. మొత్తం రూ.103 కోట్ల వ్యయంతో చేపట్టనున్న వివిధ కార్యక్రమాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని, పట్టణాభివృద్ధి నుంచి విద్య, సంక్షేమం వరకు అనేక రంగాల్లో ఈ పనులు ప్రారంభమవడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా, నియోజకవర్గంలో మొత్తం 28 అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి రూ.5.83 కోట్లు, అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో 23 అదనపు తరగతి గదుల నిర్మాణానికి రూ.5.01 కోట్లు కేటాయించారు. గ్రామీణ పరిపాలనను బలోపేతం చేసేందుకు 10 గ్రామపంచాయతీ భవనాల నిర్మాణానికి రూ.3 కోట్లు వెచ్చించనున్నారు. బంజారా భవన్‌లో అదనపు సౌకర్యాల కోసం కాంపౌండ్ వాల్, డైనింగ్ హాల్, నీటి సరఫరా, విద్యుదీకరణకు కలిపి రూ.3.65 కోట్లు మంజూరు చేశారు. కొడంగల్ పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ, ప్రొహిబిషన్ / ఎక్సైజ్ స్టేషన్ నిర్మాణానికి రూ.1 కోటి, అగ్నిమాపక కేంద్రానికి రూ.1.30 కోట్లు, స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికి రూ.1.40 కోట్లు కేటాయించారు. అలాగే కమ్యూనిటీ హాళ్లు, కిచెన్ షెడ్లు, కాంపౌండ్ వాల్స్ నిర్మాణానికి రూ.4.91 కోట్లు, సీసీ రోడ్లు , భూగర్భ డ్రైనేజ్ (జఉఆ) వ్యవస్థ అభివృద్ధికి రూ.4.45 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఇప్పటికే నిర్మించిన అదనపు తరగతి గదులు, అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రంథాలయ భవనాల ప్రారంభోత్సవం కూడా ఈ సందర్భంగా జరిగింది, వీటి కోసం రూ.2.95 కోట్లు వెచ్చించారు. కొడంగల్ పట్టణ అభివృద్ధి దిశగా అత్యంత కీలకంగా పరిగణిస్తున్న రోడ్డు విస్తరణ పనులకు ఒక్కటే రూ.60 కోట్లు కేటాయించగా, కొత్త గెస్ట్ హౌస్ నిర్మాణానికి రూ.5 కోట్లు మంజూరు చేశారు. కోస్గి వ్యవసాయ మార్కెట్‌లో చేపట్టనున్న అభివృద్ధి పనులకు రూ.4.50 కోట్లు మంజూరు చేయడం రైతులకు ఉపయోగకరంగా ఉండనుంది. ఈ మొత్తం ప్రాజెక్టులు కొడంగల్ నియోజకవర్గపు సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ముఖ్య పాత్ర పోషిస్తాయని, ఈ ప్రాంత ప్రజల అవసరాలను తీర్చడంలో పెద్ద అడుగుగా నిలుస్తాయని అధికారులు పేర్కొన్నారు.

## బిసి రిజర్వేషన్లపై కాంగ్రెస్ ద్రోహం

మొదటిపేజీ తరువాయి

బీసీలకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ద్రోహంపై ఆ పార్టీ తీరును ఎండగడతామని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. ఎన్నికలకు ముందు బీసీ డిక్లరేషన్ పేరుతో ఇచ్చిన హామీలన్నింటినీ తుంగలో తొక్కి, అడుగడుగునా బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని ఎక్కడికక్కడ నిలదీస్తామని అన్నారు. తెలంగాణ బీసీలకు కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ చేసిన అన్యాయాన్ని ఢిల్లీలో ఎండగడతామని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ భవన్‌లో బీసీ ప్రజా ప్రతినిధులు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నేతలతో జరిగిన సమావేశంలో కేటీఆర్‌తో కలిసి హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ.. తెలంగాణలో ఎలాంటి రిజర్వేషన్ల పెంపు జరగకముందే 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు తెలంగాణలో ఇచ్చినట్లు దేశవ్యాప్తంగా చెప్పుకుంటూ తిరుగుతున్న రాహుల్ గాంధీ చేస్తున్న మోసాన్ని దేశ ప్రజల ముందు ఉంచుతామన్నారు. రాహుల్ గాంధీకి చిత్తశుద్ధి ఉంటే లోక్‌సభలో అపోజిషన్ లీడర్‌గా ఉన్న ఆయన వెంటనే ఈ అంశం పైన పార్లమెంటులో చర్చకు వచ్చేలా చూడాలన్నారు. ఒకవేళ కేంద్రంలోని బీజేపీ సహకరించకుంటే రాహుల్ గాంధీ ఎందుకు ఈ అంశాన్ని పార్లమెంట్‌లో లేవనెత్తరని ప్రశ్నించారు. రాహుల్ గాంధీకి నిజంగానే బీసీలపై, 42 శాతం రిజర్వేషన్ల అంశం పైన చిత్తశుద్ధి ఉంటే ప్రైవేట్ మెంబర్ బిల్లు సైతం ప్రవేశపెట్టవచ్చు కదా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ అంశంపై రానున్న పార్లమెంట్ సమావేశాల్లో తెలంగాణ నుంచి ఎన్నికై ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీ ఎంపీలు లోక్‌సభలో గళం లేవనెత్తాలన్నారు. బీజేపీ పదేపదే బీసీల మాట చెబుతుంది కానీ వారికి రిజర్వేషన్ల నుంచి మొదలుకొని నిధుల అమలు దాకా, ఓబీసీ సంక్షేమ శాఖ వరకు అన్ని అంశాల్లో ద్రోహం చేస్తున్నదని, బీజేపీ చేస్తున్న మోసాన్ని సైతం ప్రజలు గమనిస్తున్నారని కేటీఆర్ అన్నారు. స్థానిక సంస్థల రిజర్వేషన్ల చుట్టే మొత్తం అంశాన్ని తిప్పుతూ, కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఎంతగానో ప్రయోజనం చేకూర్చే విద్య, ఉపాధి, ప్రభుత్వ కాంట్రాక్టులలో 42 శాతం రిజర్వేషన్ ఇచ్చే అంశాన్ని పక్కన పెట్టిందని కేటీఆర్ అన్నారు. దీంతోపాటు బీసీలకు బ్జడెట్‌లో సంవత్సరానికి ?20,000 కోట్ల రూపాయలు కేటాయిస్తామని చెప్పి దాని ఊసే ఎత్తడం లేదని కేటీఆర్ మండిపడ్డారు. వచ్చే బ్జడెట్‌లో 20వేల కోట్ల రూపాయల నిధులను కేటాయించేలా కాంగ్రెస్ పార్టీపై ఒత్తిడి తీసుకువస్తామని కేటీఆర్ తెలిపారు. బీసీలకు 42 శాతం స్థానిక సంస్థల రిజర్వేషన్లతో పాటు బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా చేస్తున్న మోసాన్ని గ్రామ స్థాయి వరకు వివిధ రూపాల్లో తీసుకువెళ్లాలని కేటీఆర్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశర చేశారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు చేపట్టవలసిన కార్యాచరణ పైన కేటీఆర్ పలు సూచనలు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీసీ వర్గాలకు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు దేశంలోని ఏ ఇతర ప్రభుత్వ చరిత్రలో ఎప్పుడూ చేసిన దాఖలాలు లేవని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ముఖ్యంగా కుల వృత్తులకు సహకారం అందించడం నుంచి మొదలుకొని విద్యారంగంలో ఏర్పాటుచేసిన విద్యా సంస్థల వరకు బీసీ వర్గాలకు కేసీఆర్ చేసిన మేలును తెలంగాణలోని బీసీలు గుర్తుంచుకున్నారని, వారంతా కేసీఆర్ వెంటే ఉన్నారని తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్.. కాంగ్రెస్ పార్టీ 42 శాతం రిజర్వేషన్ల పేరుతో చేస్తున్న మోసంపై ఒక పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బీసీలకు చేస్తున్న మోసాన్ని పార్టీ నేతలంతా ప్రజల్లోకి తీసుకువెళ్తారని తెలియజేశారు. ఇందుకు సంబంధించిన కార్యాచరణను త్వరలోనే పార్టీకి అందజేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, శాసన మండలి ప్రతిపక్ష నేత మధుసూదనా చారి, మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, గంగుల కమలాకర్, జోగు రామన్న, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మాదాపూర్‌లో గంజాయి, మాదకద్రవ్యాల పట్టివేత

### దాడులు చేసి స్వాధీనం చేసుకున్న ఎస్‌వోటి పోలీసులు

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబరు 24 : మాదాపూర్ జోన్ పరిధిలో ఎస్‌ఓటీ పోలీసులు భారీ ఎత్తున డ్రగ్స్‌ను పట్టివేశారు. సోమవారం మొదట మాదాపూర్ లో 41కిలోల గంజాయి, 15గ్రాముల ఎండిఎంఎ డ్రగ్స్, 1.170గ్రాముల అల్ప్రజోలంనుమాదాపూర్ ఎస్‌ఓటీ పోలీసులు పట్టుకున్నారు. మూడు చోట్ల డ్రగ్స్ రాకెట్ ను బస్ట్ చేశారు పోలీసులు. ఈ సందర్భంగా మొదటి కేసుకు సంబంధించి డ్రగ్స్ పట్టివేతకు సంబంధించిన వివరాలను వెల్లడించిన మాదాపూర్ జోన్ డీసీపీ రీతిరాజ్.. చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పది లక్షల రూపాయల విలువ చేసే 1.170 గ్రాముల అల్ప్రజోలం పట్టుకున్నట్లు చెప్పారు. ఈ కేసులో గౌండ్ల బాల మురళి కృష్ణ(38) అనే వ్యక్తి చుట్టు పక్కల దుకాణాల్లో సప్లై చేస్తున్నట్లు గుర్తించి అరెస్ట్ చేసినట్లు చెప్పారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు తెలిపారు. చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 15గ్రాముల ఎండిఎంఎ డ్రగ్స్ పట్టుకున్నట్లు తెలిపారు. న్యూ ఇయర్ వేడుకల కోసం బెంగుళూరు నుండి తెచ్చినట్లు గుర్తించారు. హరీష్, సాయి కృష్ణ, సాయి మణికంఠ అనే ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు చెప్పారు. వారి నుంచి ఒక లక్ష 50 వేల విలువ చేసే 15 గ్రాముల ఎండిఎంఎ స్వాధీనం చేసుకున్నామని డీఎస్పీ తెలిపారు. మూడో కేసులో కొల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలో 41కిలోల గంజాయి పట్టుకున్నట్లు తెలిపారు డీసీపీ రీతిరాజ్. వెస్ట్ బెంగాల్ నుంచి తెచ్చిన గంజాయిని.. హైదరాబాద్ లో బీహార్ కూలీలకు అమ్ముతున్నారని తెలిపారు. వెస్ట్ బెంగాల్ నుండి సికింద్రాబాద్ వరకు ట్రైన్ లో తెచ్చి అమ్ముతున్నారని చెప్పారు. ఈ కేసులో మిథున్ బర్మాన్, సడెన్ రాయ్‌లను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వారినుంచి 21లక్షల రూపాయల విలువ చేసే 41.9కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

## నేడు రూ. 300.40 కోట్ల వడ్డీలేని రుణాలను పంపిణీ

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో మూడవ విడత వడ్డీ లేని రుణాలను 25 వ తేదీ మంగళవారం నాడు ఉదయం 11 గంటలకు రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసే కార్యక్రమంలో పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధిత శాసన సభ్యులు, ప్రజా ప్రతినిధులు తప్పక హాజరయ్యే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ చేస్తున్న ఈ వడ్డీ లేని రుణాలతో మహిళల్లో ఒక ధైర్యం, నమ్మకం, ఆత్మ విశ్వాసం ఏర్పడిందని అన్నారు. ఈ వడ్డీ లేని రుణాల మొత్తం నేరుగా మహిళల బ్యాంకు ఖాతాలో జమ అవుతున్నందున ఎవరెవరికి ఎంత మొత్తం అందిందో సభ్యులకు స్పష్టంగా తెలియ చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఇందిరమ్మ చీరాల

పంపిణీ కార్యక్రమ అద్భుతంగా సాగుతోందని, ఈ చీరాల నాణ్యత, డిజైన్ల పట్ల మహిళలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర పంచాయితీ రాజ్, మహిళాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ, తమకి నాణ్యమైన ఇందిరమ్మ చీరలను అందించడం పట్ల రాష్ట్రం లోని మహిళలందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. నాణ్యమైన చీరాలను అందచేయడంతో పాటు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలను కూడా అందించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు మాట్లాడుతూ, జిల్లాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీని వేగవంతంగా పంపిణీ చేయడంపట్ల జిల్లా కలెక్టర్లను అభినందించారు. త్వరితగతిన ఈ చీరలను పూర్తిగా పంపిణీ చేయాలనీ ఆదేశించారు. రేపు, మంగళవారం అన్ని నియోజక వర్గాల్లో నిర్వహించే వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి సంబంధిత జిల్లాల ఇంచార్జి మంత్రులు, జిల్లా నుండి ప్రాతినిధ్య వహించే మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులందరినీ ఆహ్వానించాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో లక్ష మంది విద్యార్థులకు ప్రీ-మెట్రిక్ స్కాలర్షిప్స్ నిధులు విడుదల చేయడం జరిగిందని, ఈ స్కాలర్షిప్స్ లను సమర్థవంతంగా పంపిణీ చేయడాని మీ జిల్లాల్లో వెల్ఫేర్ విభాగాల అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, జ్యోతి బుద్దా ప్రకాష్, హౌసింగ్ ఎం.డి గౌతమ్, సెర్ప్ సి.ఈ.ఓ దివ్య, పంచాయితీ రాజ్ కమిషనర్ సృజన లు పాల్గొన్నారు.

## మహిళా స్వయం సహాయక సంఘాలకు 304 కోట్లు

మొదటిపేజీ తరువాయి

కోట్ల వడ్డీలను ఎగవేసిందంటూ బీఆర్‌ఎస్ పార్టీపై ఈ సందర్భంగా సీతక్క మండిపడ్డారు. అంతే కాకుండా స్వయం సహాయక సంఘాల్లోని మహిళల పొదుపు సొమ్మును సైతం గత ప్రభుత్వం కాజేసిందని విమర్శించారు. అక్కా చె÷-లలెమ్మల కష్టార్జితమైన అభయహస్తం నిధులను కూడా ప్రభుత్వం మింగేసిందన్నారు. కానీ తమ ప్రజా ప్రభుత్వం మహిళల సాధికారత కోసం ఎన్నో పథకాలను ప్రారంభించిందని గుర్తు చేశారు. మహిళలకు నిధులను సమీకరించడమే కాదు.. ఈ వడ్డీలను కూడా సకాలంలో చెల్లిస్తున్నామని చెప్పారు. ఆడబిడ్డల కష్టాన్ని కాజేసి కన్నీళ్ళకు కారణమైన బీఆర్‌ఎస్ పెద్దలకు మహిళా సంక్షేమంపై మాట్లాడే నైతిక హక్కు లేదంటూ ఆ పార్టీ నేతలకు సూచించారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రతి ఏడాది రూ. 25 వేల కోట్లు తగ్గకుండా బ్యాంక్ లింకేజీ రుణాలను తెలంగాణ ప్రభుత్వం అందిస్తుందని సీతక్క వివరించారు. ఈ సంఘాలకు క్రమం తప్పకుండా వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అందిస్తుంది. తాజాగా రూ. 304 కోట్లు నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. మహిళా సంఘాల ఖాతాల్లో ఈ నిధులు జమ అయినాయి.

## రైతును విస్మరించిన కాంగ్రెస్ సర్కార్

మొదటిపేజీ తరువాయి

తనపై ఎందుకు దూర్భాషాలాడుతుందో తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాను కక్ష పూరితంగా ఎవరి మీద కేసులు పెట్టించ లేదన్నారు. ఒక వేళ అలా ఏమైనా ఉంటే నిరూపించాలని అంతేకాని అసత్య ఆరోపణలు చేయవద్దని కవితకు సూచించారు. తాను ఎంతో మంది విద్యార్థులను స్వంత ఖర్చులతో చదివించానని గుర్తు చేశారు. కానీ వాటిని తాను ప్రచారం చేసుకోలేదన్నారు. తాను గతంలో న్యాయవాదిగా ఉన్నప్పుడు పెబ్బేరు సంత భూమి విషయంలో 2003, 2007లో పూజారులకే చెందుతుందని తీర్పు వచ్చిందని గుర్తు చేశారు. కానీ తాను కబ్జా చేశాననడం అసత్య ప్రచారమన్నారు. పూర్తి విషయ పరిజ్ఞానం లేకుండా తాను దేవుడి మాన్యాన్ని కబ్జా చేశానంటూ కవిత ఆరోపణలు చేయడం సిగ్గు చేటు అన్నారు. తమ పార్టీ ఇప్పుడు అధికారంలో లేదని.. తనపై వచ్చిన ఆరోపణలను రుజువు చేయాలంటూ ప్రత్యర్థులకు ఆయన సవాల్ విసిరారు. బీఆర్‌ఎస్ పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు సైతం కేసీఆర్‌ను కానీ.. ఆయన పార్టీ జెండాను కానీ వదల లేదన్నారు. తండ్రి వయస్సు ఉన్న మంత్రులు, ఎమ్మెల్యేలను ఇంటికి పిలిపించుకుని మాట్లాడుతున్నావంటూ కవితపై నిరంజన్ రెడ్డి నిప్పులు చెరిగారు. తమలాంటి నలుగురు, ఐదుగురిపై విషం చిమ్ముతున్నావని కవితను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

## డబుల్ ఇళ్ల పేరుతో వసూళ్లు

మొదటిపేజీ తరువాయి

రూపాయల వరకు మోసం చేశాడని ఆరోపణలు చేస్తున్నారు. అయితే, జోష్ అనే వ్యక్తి ద్వారా డబ్బులను ప్రసన్న కుమార్ దండుకున్నాడు.. 2021 నుంచి నేడు, రేపు ఇప్పిస్తామంటూ ప్రసన్న కుమార్ మాయమాటలు చెప్తున్నాడని బాధితులు పేర్కొంటున్నారు. అయితే, కిష్టారెడ్డిపేటలోని ప్రసన్న కుమార్ ఇంటికి వెళ్తే వాచ్ మెన్, కుక్కలతో దాడి చేయించాడని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో అమీన్ పూర్ పోలీస్ స్టేషన్ లో బీహచ్‌ఈఎల్ ఉద్యోగి ప్రసన్నకుమార్ పై ఫిర్యాదు చేశారు. జోష్ ను నిలదీయగా ప్రసన్న కుమార్ కే మొత్తం డబ్బులు ఇచ్చానని చెప్తున్నాడు. దీంతో తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు. మాకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వకపోయినా సరే, మా డబ్బులు మాకు ఇప్పించాలని వేడుకుంటున్నారు.

## నిరంజన్ రెడ్డి అవినీతితోనే ఓడారు

మొదటిపేజీ తరువాయి

అయ్యారు. ఇలాంటి అవినీతిపరుడిని చిత్తుగా ఓడించడం సరైన నిర్ణయమన్నారు. వనపర్తి నియోజకవర్గంలో నిరంజన్ రెడ్డి రాచరిక పాలనను తలపించారని విమర్శించారు. ఒక్క ఎకరాకు కూడా నీళ్లు ఇవ్వని నిరంజన్ రెడ్డి తనకు తాను నీళ్ల నిరంజనుడుగా పేరు మార్చుకున్నారంటూ ఎద్దేవా చేశారు.నాగురించి ఇంకొక్కసారి ఎక్కడైనా మాట్లాడితే నీ తాట తీస్తా ఒళ్ళు జాగ్రత్తగా పెట్టుకో' అంటూ నిరంజన్ రెడ్డికి కవిత ఘాటుగా వార్నింగ్ ఇచ్చారు.

## ప్రభుత్వాసుపత్రుల్లో సౌకర్యాలు మృగ్యం



మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వం మాత్రం ఈ అవకాశాలను సక్రమంగా వినియోగించుకోలేక పోతుందని ఆయన విమర్శించారు. జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కోటి యాభై లక్షల రూపాయల సిఎస్సార్ నిధులతో కొనుగోలు చేసిన అత్యాధునిక వైద్య పరికరాలను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవల బలోపేతంపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరైన సౌకర్యాలు లేక పేదలకు నమ్మకం తగ్గిపోతున్నదని, ఈ పరిస్థితిని మార్చడానికి కేంద్రం కట్టుబడి ఉందని తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఇప్పటివరకు సిఎస్సార్ నిధుల ద్వారా ఐదు కోట్ల రూపాయలు అందజేసి ఆధునిక పరికరాలను తీసుకురావడంలో విజయవంతమయ్యామని చెప్పారు. ఆసుపత్రిలో పోస్టుమార్టం రూమ్, ఎక్స్?రే మిషన్‌తో పాటు అవసరమైన ఇతర పరికరాలను ఎంపీ నిధుల ద్వారా త్వరలోనే అందజేస్తామని హామీ ఇచ్చారు. పరికరాల లేమి పేరుతో పేద రోగులను కరీంనగర్ ప్రభుత్వాసుపత్రికి రిఫర్ చేయొద్దని వైద్యులకు సూచించారు. సేవా దృక్పథంతో పనిచేస్తే ప్రజల్లో ప్రభుత్వ ఆసుపత్రులపై మంచి విశ్వాసం ఏర్పడుతుందని అన్నారు. రాష్ట్రంలోని చెక్‌డ్యాంల నిర్మాణంలో భారీ అవినీతి జరిగిందని బండి సంజయ్ ఆరోపించారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టర్ల వద్ద నుంచి కమీషన్లు తీసుకుందని, ప్రణాళిక లేకుండా చెక్‌డ్యాంలను నిర్మించారని పేర్కొన్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో ఉన్న కాంట్రాక్టర్లు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా కొనసాగుతున్నారని అన్నారు. చెక్‌డ్యాంలపై విచారణ జరిపించి అవినీతి నిర్ధారణ అయితే కాంట్రాక్టర్ల నుంచి నిధులు రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. జమ్మికుంట రైల్వే స్టేషన్‌ను పూర్తిగా ఆధునీకరించేందుకు త్వరలో ప్రపోజల్స్ పంపుతామని, జమ్మికుంటలో స్టేడియం నిర్మాణం కోసం నిధులు కేటాయిస్తామని బండి సంజయ్ ప్రకటించారు.

## జిహెచ్‌ఎంసి ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

మొదటిపేజీ తరువాయి

ఎన్నికలకు సన్నద్ధతపై చర్చించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లకు వివిధ అంశాలపై కేటీఆర్ మార్గదర్శనం చేశారు. పది సంవత్సరాల పాటు అధికారంలో ఉండి ఎలాంటి అవినీతికి తావు లేకుండా అద్భుతంగా పదవీకాలం పూర్తి చేసుకోబోతున్నారని పార్టీ తరపున వారికి అభినందనలు తెలిపారు. ముఖ్యంగా రెండోసారి జీహెచ్‌ఎంసీలో గెలిచిన తర్వాత కరోనా వంటి తీవ్ర సంక్షోభంలోనూ అద్భుతమైన సేవలను అందించిన విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. రాష్ట్రంలో ప్రజలు పార్టీకి ప్రతిపక్షంగా బాధ్యత ఇచ్చిన తర్వాత హైదరాబాద్ నగరంలో ఉన్న కార్పొరేటర్లు ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలపై పోరాటం చేసిన తీరును అభినందించారు. మొన్నటికి మొన్న జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కార్పొరేటర్లు బాధ్యతాయుతంగా ఎన్నికలను పోరాడిన విధానంపై అభినందనలు తెలిపారు. పార్టీ వెంటే నిలబడిన ప్రతి ఒక్క కార్పొరేటర్‌కి భవిష్యత్తులో మరిన్ని పదవులు వస్తాయని హామీ ఇచ్చారు. కార్పొరేటర్లు భవిష్యత్తులో జరిగే ఎన్నికను తమ ఎన్నికగా తీసుకొని పార్టీ అందరినీ తిరిగి గెలిపించుకుంటుందని భరోసా ఇచ్చారు. కార్పొరేటర్లకి రానున్న కాలంలో మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన వంటి అంశాల నేపథ్యంలో మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు.

## ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణం

మొదటిపేజీ తరువాయి

తొలిసారిగా భూటాన్, కెన్యా, మలేసియా, మారిషస్, నేపాల్, శ్రీలంక దేశాల చీఫ్ జస్టిస్‌లు వారి కుటుంబ సభ్యులతో కలిసి హాజరుకావడం విశేషం. జస్టిస్ సూర్యకాంత్ 1962 ఫిబ్రవరి 10న హరియాణాలోని హిసార్‌లో ఓ మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. 1984లో రోహ్‌తక్‌లోని మహర్షి దయానంద్ యూనివర్శిటీ నుంచి న్యాయశాస్త్ర పట్టా పొందారు. 2004 జనవరి 9న పంజాబ్, హర్యానా హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2018లో హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా నియమితులయ్యారు. 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. వివిధ ధర్మాసనాల్లో పలు కీలక తీర్పుల్లో ఆయన భాగమయ్యారు. 370వ అధికరణను రద్దు చేస్తూ చారిత్రక తీర్పు ఇచ్చిన ధర్మసనంలో ఉన్నారు. బిహార్ ఎన్నికల జాబితా రివిజన్, పెగాసస్ స్పైవేర్ తీర్పులు కూడా ఉన్నాయి.ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, మాజీ సీజేఐ జస్టిస్ గవాయ్, కేంద్రమంత్రులు, ఇతరులు పాల్గొన్నారు.

## సనత్‌నగర్ ఇఎస్ఐ ఆస్పత్రిలో ప్రమాదం

మొదటిపేజీ తరువాయి

చేరుకున్నారు. సిబ్బందితో కలిసి సహాయక చర్యలు చేపట్టారు. శ్లాబ్ పెచ్చులు మీద పడడంతో.. వాటిని తొలగించి కార్మికుల మృతదేహాలను బయటకు తీశారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని.. వివరాలు సేకరించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబ సభ్యులు ఈఎస్ఐ ఆసుపత్రికి చేరుకున్నారు. మృతదేహాలను చూసి కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరు అవుతున్నారు.



# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

**- అదనపు కలెక్టర్ డి.వేణు**
**- ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించిన అదనపు కలెక్టర్**

పెద్దపల్లి, నవంబర్ 24(ఆకాంక్ష) : అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లక్నోలో 19వ నేషనల్ జంబోరీలో జిల్లా ప్రతినిధుల భాగస్వామ్యం



మెదక్. నవంబర్ 24(ఆకాంక్ష) : ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో ది భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ 19వ నేషనల్ జంబోరీ నిర్వహణ జరుగుతోంది. ఈ జంబోరీలో మెదక్ జిల్లా తరఫున ప్రతినిధులు పాల్గొనడం విశేషం. మెదక్ జిల్లాకు చెందిన జనరల్ సెక్రటరీ ఇప్ప రాజేందర్ %చీనా% సిబ్బందిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. జిల్లా ఆర్గనైజింగ్ కమిషన్ సభ్యులుగా తలారి నాగరాజు, బట్టి జ్యోస్నా పాల్గొంటున్నారు. అదేవిధంగా స్కౌట్ మాస్టర్స్ ఇప్ప శివకుమార్, మలావత్ శ్రావణ్ కూడా జంబోరీ కార్యాచరణలో భాగమయ్యారు. ఈ జాతీయ స్థాయి కార్యక్రమంలో మెదక్ జిల్లా నుంచి 32 మంది స్కౌట్స్ విద్యార్థులు, 21 మంది గైడ్స్ విద్యార్థులు పాల్గొంటున్నారు. విద్యార్థులకు సాంస్కృతిక ప్రదర్శనలు, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కవాతు, పేజెంట్ షో, రాష్ట్ర సంస్కృతి ప్రతిబింబించే ప్రదర్శనలు, డ్రిల్, ఫుడ్ ప్లాజా, ఎగ్జిబిషన్, అడ్వెంచర్ ఆక్టివిటీస్, క్రమశిక్షణ ఆధారిత పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా రేంజర్స్ కమిషనర్ సృజన తెలిపారు.

# నాగసానిపల్లి గ్రామంలో శేష గౌడ్ అకాల మరణం పట్ల సంతాపం...

పాపన్నపేట, నవంబర్ 24 (ఆకాంక్ష) : పాపన్నపేట మండల పరిధిలోని నాగసానిపల్లి గ్రామానికి చెందిన గోకని శేష గౌడ్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నిన్న సాయంత్రం తుదిశ్వాస విడిచిన ఘటన గ్రామంలో విషాద వాతావరణాన్ని నెలకొల్పింది. శేష గౌడ్ అకాల మరణవార్త తెలిసిన వెంటనే ఏడుపాయల శ్రీనివాస్ గౌడ్ స్పందించి గ్రామానికి చేరుకుని, మరణించిన శేష గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబానికి అంత్యక్రియల నిమిత్తం ఆర్థికసహాయం రూ.5,000 అందజేసి మనవత్వాన్ని చాటుకున్నారు. బాధలో ఉన్న కుటుంబానికి ధైర్యం, ఓర్పు నూరిపోసిన శ్రీనివాస్ గౌడ్ చర్యపై గ్రామస్థులు ప్రశంసలు వ్యక్తం చేశారు. ఈ %శీ%కార్యక్రమంలో ఏడుపాయల శ్రీనివాస్ గౌడ్ తో పాటు దండోల్ల సామెల్, గణపురం రామ గౌడ్, గోకని నరసింహులు, సింధు, హృదయ రంజన్ తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో శేష గౌడ్ మరణం పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబానికి సంఘీభావం తెలియజేశారు.

# అన్నదాత సుఖీభవ, ప్రభుత్వ పథకాలు,రైతులకు వివరించిన వీరమల్లు

నవ జనత ప్రతినిధి:నవంబర్ 24 ముదినేపల్లి: వడాలి గ్రామంలో అన్నదాత సుఖీభవ పథకంలో లబ్ధిపొందిన రైతులను కలిసి రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను , రాయితీలను , యంత్రపరికరాల గురించి రైతులకు వివరించిన కైకలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం ద్వారా ప్రతి రైతుకు 20000 అందిస్తున్నామన్నారు విత్తనాల నుండి విక్రయం వరకు ప్రతి రైతు వెన్నంటి ఉండి రైతుకు సహకరిస్తున్న ప్రభుత్వం ఎన్డిఏ ప్రభుత్వం అన్నారు.

# మహిళా సంక్షేమానికే ప్రజా ప్రభుత్వ ప్రాధాన్యం

**- రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత**
**- ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



పెద్దపల్లిబ్యూరో,నవంబర్24(ఆకాంక్ష) : రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ పథకాలను అమలు చేస్తోందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. పెద్దపల్లి పట్టణంలోని స్వరూప గార్డెన్స్‌లో నిర్వహించిన "ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్‌తో కలిసి మంత్రి పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు రవాణా, వడ్డీ లేని రుణాలు, పారిశ్రామిక విధానాల్లో ప్రత్యేక ప్రోత్సాహకాలు కొనసాగిస్తోందన్నారు. పెద్దపల్లి జిల్లాలో మొదటి ఏడాది 9 కోట్లు, ప్రస్తుత సంవత్సరానికి 10 కోట్లు వడ్డీ లేని రుణాలుగా విడుదల చేయనున్నట్లు తెలిపారు. 2047 తెలంగాణ రైసింగ్ పాలసీలో భాగంగా మహిళా పారిశ్రామిక వేత్తలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఆయన అన్నారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి మహిళకు నాణ్యమైన చీరల పంపిణీ చేస్తున్న ప్రభుత్వమే మహిళల గౌరవానికి కట్టుబడి ఉందని చెప్పారు. పట్టణ ప్రాంత మహిళలకు వచ్చే మహిళా దినోత్సవం సందర్భంగా చీరల పంపిణీ జరగనున్నట్లు తెలిపారు. రైతుల సంక్షేమానికి 2 లక్షల పంట రుణమాఫీ, ఎకరాకు 12,000 పెట్టుబడి సహాయం, సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అమలులో ఉన్నాయని మంత్రి అన్నారు. ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షల రూపాయలకు పెంచి ప్రజలకు వైద్య భరోసా కల్పిస్తున్నట్లు చెప్పారు. పాఠశాలల రూపురేఖలు పూర్తిగా మార్చేందుకు మౌలిక వసతుల అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. యువత ఉపాధి, నైపుణ్య వికాసం కోసం పెద్దపల్లిలో టాస్క్ రీజినల్ సెంటర్ ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మొదటి విడతగా గ్రామీణ ప్రాంతాల్లో 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరల పంపిణీ కొనసాగుతుందని చెప్పారు. పెద్దపల్లి జిల్లాలో లక్షా 20 వేల చీరల పంపిణీ జరుగుతోందని వెల్లడించారు. గత ప్రభుత్వం నాసిరకం బతుకమ్మ చీరలు ఇచ్చి మహిళలను అవమానపరిచిందని, ప్రస్తుత ప్రభుత్వం నాణ్యమైన చీరలను అందిస్తోందని అన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించి 4 కోట్లు 73 లక్షల వడ్డీ మొత్తాన్ని ఖాతాలో జమ చేశామని తెలిపారు. ప్రమాద బీమా, జీవ బీమా, రుణ మాఫీలు అమలులో ఉన్నట్లు చెప్పారు. ప్రతి మహిళ మరిన్ని మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. లక్ష కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలతో మహిళల ఆధ్వర్యంలో చిన్న, కుటీర పరిశ్రమలు, ఆర్టీసీ బస్సుల అద్దె నిర్వహణ, పెట్రోల్ బంకులు, సోలార్ ప్లాంట్లు వంటి కార్యక్రమాలు అమలులో ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, ఆర్డీఓ గంగయ్య, గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, తహసిల్దార్, ఎంపీడీఓ, అధికారులు, ప్రజా ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర మహిళలందరూ మా ఆడబిడ్డలే..

**- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ ధ్యేయం..**
**- మహిళా ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం..**
**- కాంగ్రెస్ సర్కారులో మహిళామణులకు పెద్దపీట..**
**- మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే విజయరమణ రావు**

పెద్దపల్లిబ్యూరో. నవంబర్ 24(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బందంపల్లి వద్ద గల స్వరూప గార్డెన్స్ లో మహిళా స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలను గౌరవ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు, రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజ్ ఠాకూర్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష జిల్లా అధికారులతో కలిసి పంపిణీ చేశారు. తదుపరి గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ డి.ఆర్.డి.ఏ) పెద్దపల్లి జిల్లా వారి ఆధ్వర్యంలో చైతన్య జ్యోతి జిల్లా మహిళా సమాఖ్య పెద్దపల్లి జిల్లా 13 మండలాల 9196 స్వశక్తి సంఘాలకు వడ్డీ రాయితీ 10,32,62,000 /- కోట్ల రూపాయల చెక్కు పంపిణి చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే, విజయరమణ రావు మాట్లాడుతూ..మహిళా ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర మహిళలందరూ మా ఆడబిడ్డలే అని కొనియాడారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే దిశగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మరియు కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్లు గుర్తు చేశారు. భారత దేశ ఉక్కు మహిళగా పేరు గాంచిన శ్రీమతి ఇందిరా గాంధీ గారిని గుర్తు చేసుకుంటూ స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేయడం జరిగిందని గత ప్రభుత్వం నాసి రకపు చీరలను మహిళలకు అందజేసి వారిని మోసం చేశారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ సర్కార్ లో మహిళల గౌరవం కాపాడే విధంగా నాణ్యమైన చీరలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఆడబిడ్డలకు చీర సారే ఇచ్చి గౌరవంచుకోవడం తెలంగాణ సాంప్రదాయము కాబట్టి నాణ్యమైన ఇందిరా మహిళా శక్తి చీరలు అందిస్తున్నామని అన్నారు. మహిళలు వృద్ధిలోకి రావాలనే లక్ష్యంతో కాంగ్రెస్ సర్కార్ మహిళల కోసం అనేక రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని మా ఆడబిడ్డలు సంతోషంగా ఉంటే రాష్ట్రం బాగుంటుందని తెలిపారు. మహిళామణుల వృద్ధికి తోడ్పాటు అందించేందుకు మహిళా శక్తి ద్వారా వడ్డీ లేని రుణాలు, పెట్రోల్ బంక్ స్థాపనలు, బస్సులు అందజేసి వారిని ఆర్థికంగా బలోపేతం చేయడం జరుగుతుందని అన్నారు. మహిళా సమాఖ్య సభ్యులకు పాడి పరిశ్రమలు, మహిళా శక్తి క్యాంటీన్లు, వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేస్తూ వ్యాపారంలో మెలకువలు అలవాటు చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తూ వారికి చేదోడు వాదోడుగా నిలబడ్డామని గుర్తు చేశారు. ఆడబిడ్డల చేతిలో డబ్బులు ఉంటే పొదుపు దిశగా ఆలోచిస్తుందని ఇతరులకు అప్పు ఇచ్చే విధంగా ఎదుగుతారని అన్నారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడమే గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి లక్ష్యమని అన్నారు. ఇందిరా మహిళా శక్తి చీరలు జిల్లా కలెక్టర్ గారి నేతృత్వంలో మహిళా సమాఖ్యాల ద్వారా ప్రతి మహిళకు చేరుతాయని అన్నారు. మహిళలు ఎవ్వరూ ఆందోళన చెందవద్దని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో ఉన్నా కూడా ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా ప్రజలు మరియు మహిళామణులు మన ప్రజా ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. మహిళలు ప్రజా ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, మహిళా సమాఖ్య సభ్యులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, డైరెక్టర్లు, సింగిల్ విండో చైర్మన్లు, డైరక్టర్లు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు, మహిళామణులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయలలో భక్తుల సందడి

## పుణ్యక్షేత్రంలో జన జాతర

మెదక్. నవంబర్ 24(ఆకాంక్ష) : మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలో ఉన్న పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ ఏడుపాయల వన దుర్గ భవాని మాత ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. సెలవు దినం కావడంతో తెల్లవారుజాము నుంచే దూర ప్రాంతాల నుంచి భక్తులు భారీగా ఏడుపాయల చేరుకున్నారు. అమ్మవారి దర్శనం కోసం ఆలయ ప్రాంగణం, రహదారులు, పార్కింగ్ ప్రాంతాలన్నీ భక్తులతో నిండిపోయాయి. ఎక్కడ చూసినా భక్తి శ్రద్ధలతో నిండిన వాతావరణం నెలకొంది. అమ్మవారి సన్నిధిలో భక్తులు ఒడి బియ్యం, కుంకుమార్చనలు, తలనీలాలు సమర్పిస్తూ మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి కరుణ కోసం కుటుంబ సమేతంగా, చిన్నారులతో, వృద్ధులతో భారీగా భక్తులు ఆలయాన్ని సందర్శించారు. కార్తీక మాసం కావడంతో భక్తుల ఉత్సాహం మరింత పెరిగింది. ఈ సందర్భంగా వేద పండితులు పార్థివ్ శర్మ, రాము, నాగరాజు, రాజశేఖర్ శర్మ తదితరులు ప్రత్యేక పూజలు, శాంతి హెూమాలు, వేదపఠనలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఘంటానినాదాలు, మంత్రోచ్చారణలతో ఆధ్యాత్మిక వాతావరణం అలముకుంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సిబ్బంది ఏర్పాటు చేశారు. ఆలయ సిబ్బందిలో సూర్య శ్రీనివాస్, ప్రతాప్ రెడ్డి, బ్రహ్మచారి, నర్సింలు, బత్తినీ రాజు, వరుణ చారి, నరేష్ తదితరులు భక్తులకు మార్గదర్శనం, నీటి సదుపాయం, క్యూలైన్ నిర్వహణ వంటి సేవలు అందించారు. ఇక భద్రతా చర్యల్లో భాగంగా ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ పర్యవేక్షణలో బందోబస్తు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ నియంత్రణ, రవాణా సౌకర్యాలు, అత్యవసర చర్యలు సిద్ధంగా ఉంచడంతో ఎలాంటి ఘటనలు చోటు చేసుకోలేదు. ఏడుపాయల దర్శనం కోసం వచ్చిన భక్తులు ఆలయ నిర్వహణ, శుభ్రత, పూజావిధానాలు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కార్తీక పౌర్ణమి సమీపిస్తున్న నేపథ్యంలో రాబోయే రోజుల్లో భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని ఆలయ అధికారులు తెలిపారు.

# మహబూబాబాద్ జిల్లాలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష పదవిపై చిచ్చు

**-టీపీసీసీ మాజీ అధికార ప్రతినిధి దొంతు యాదగిరి తన సభ్యత్వానికి రాజీనామా**



మహబూబాబాద్. నవంబర్ 24(ఆకాంక్ష) : మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీలో జిల్లా అధ్యక్ష పదవి కేటాయింపుపై తీవ్ర అసంతృప్తి చెలరేగింది. పార్టీని నడిపిన, కష్టపడిన, గ్రామం గ్రామం తిరిగి కార్యకర్తలను చేర్చుకున్న నేతలను పక్కన బెట్టి, తిరిగి ఎమ్మెల్యే సతీమణికే జిల్లా అధ్యక్ష పదవిని కట్టబెట్టడం జిల్లాలో పెద్ద రాజకీయ సంచలనానికి దారి తీసింది. దీని ఫలితంగా అసమ్మతి, ఆగ్రహం, రాజీనామాల వాతావరణం మొదలైందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. డోర్నకల్ నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకుడు, టీపీసీసీ మాజీ అధికార ప్రతినిధి దొంతు యాదగిరి తన సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు ప్రకటిస్తూ పార్టీ తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన నాయకులను పట్టించుకోకుండా, తిరిగి ఎమ్మెల్యే భార్యకే అధ్యక్ష పదవి ఎలా ఇవ్వగలిగారు అని ప్రశ్నించారు. కష్టానికి గౌరవం లేని చోట తమలాంటి నిజాయితీ గల నాయకులకు స్థానం లేదన్న భావనతోనే రాజీనామా చేస్తున్నట్లు స్పష్టం చేశారు. జిల్లాలో పనిచేస్తున్న మరికొంత మంది సీనియర్ నేతలు కూడా ఇదే విధమైన అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని సమాచారం. పదవి కోసం కట్టుబాటు, క్షేత్రస్థాయి పోరాటం, పార్టీ బలోపేతం కోసం చేసిన త్యాగాలు విలువలేని పరిస్థితి నెలకొన్నదని స్థానిక నాయకులు విమర్శిస్తున్నారు. అలాగే, పార్టీని శక్తివంతం చేసిన కార్యకర్తలు నిరుత్సాహానికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తమవుతోంది. జిల్లా అధ్యక్ష పదవి ఎమ్మెల్యే సతీమణి ఉమకు రావడంతో, ఈ నిర్ణయం కాంగ్రెస్ అంతర్గతంగా మరింత కల్లోలం సృష్టించే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. జిల్లా పార్టీ భవిష్యత్తు ఏ దిశగా సాగుతుందో, అసంతృప్తి మరింత విస్తరిస్తుందో లేదా పరిస్థితి సర్దుబాటు దిశగా వెళుతుందో చూడాల్సి ఉంది. మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్‌లో జరుగుతున్న ఈ పరిణామాలు రానున్న రోజుల్లో రాష్ట్ర రాజకీయాలపై కూడా ప్రభావం చూపే అవకాశముందని పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# మంథనిలో గిరిజన బాలికల కళాశాల కార్యాలయానికి యజమాని తాళం




మంథని, నవంబర్ 24(ఆకాంక్షపెద్దపల్లి జిల్లా మంథనిలో గిరిజన బాలికల కళాశాల కార్యాలయానికి యజమాని తాళం మంథనిలో ఉన్న గిరిజన గురుకుల బాలికల కళాశాల అద్దె భవనానికి గత ఎనిమిది నెలలుగా అద్దె చెల్లించలేదనే కారణంతో భవనం యజమాని కళాశాల కార్యాలయానికి తాళం వేయడం కలకలం రేపింది. ఈ విషయమై సమాచారం అందుకున్న సిపిఎం పార్టీ నాయకులు కళాశాలను సందర్శించి, భవనం యజమాని, కళాశాల సిబ్బంది, రెవెన్యూ అధికారులతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేష్ మాట్లాడుతూ, మంథనిలో విద్యా వ్యవస్థ రోజురోజుకూ నిర్వీర్యం అవుతోందని మండిపడ్డారు. దళితులు, గిరిజనులు, బడుగు బలహీన వర్గాల హాస్టల్ విద్యార్థుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి కొనసాగుతోందని విమర్శించారు. ఏడు సంవత్సరాలుగా గిరిజన కళాశాల అద్దె భవనంలో కొనసాగుతుండగా, ఇంకా ఎన్ని సంవత్సరాలు ఈ విద్యార్థులు అద్దె భవనాలలోనే విద్యను కొనసాగించాల్సి వస్తుందో ప్రభుత్వం చెప్పాలని ప్రశ్నించారు. ఎనిమిది నెలలుగా అద్దె రుసుము చెల్లింపులు ఎందుకు నిలిచిపోయాయని గణేష్ ప్రశ్నిస్తూ, విద్యార్థులు సంవత్సరాంత పరీక్షలకు సిద్ధమవుతున్న ఈ సమయంలో కళాశాల కార్యాలయానికి తాళం వేయడం అన్యాయమని ఖండించారు. విద్యార్థినులు రోడ్డుపైకి రావాల్సిన పరిస్థితి ఏర్పడితే ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని హెచ్చరించారు. అద్దె చెల్లింపు ప్రక్రియలో ఆర్‌సిఓ అప్రజాస్వామిక ధోరణి ప్రదర్శిస్తున్నాడని ఆరోపిస్తూ, శాతాల పేరుతో జాప్యం చేయడం తగదని అన్నారు. మంత్రులు తక్షణమే జోక్యం చేసుకుని అద్దె బకాయిలను విడుదల చేయాలని, గిరిజన బాలికల కళాశాలతో పాటు ఇతర హాస్టళ్లకు కూడా స్థిర భవనాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భనలో సిపిఎం నాయకులు మంథని లింగయ్య, బాబు, రవి తదితరులు పాల్గొన్నారు.

మంథనిలో ఉన్న గిరిజన గురుకుల బాలికల కళాశాల అద్దె భవనానికి గత ఎనిమిది నెలలుగా అద్దె చెల్లించలేదనే కారణంతో భవనం యజమాని కళాశాల కార్యాలయానికి తాళం వేయడం కలకలం రేపింది. ఈ విషయమై సమాచారం అందుకున్న సిపిఎం పార్టీ నాయకులు కళాశాలను సందర్శించి, భవనం యజమాని, కళాశాల సిబ్బంది, రెవెన్యూ అధికారులతో చర్చలు జరిపారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేష్ మాట్లాడుతూ, మంథనిలో విద్యా వ్యవస్థ రోజురోజుకూ నిర్వీర్యం అవుతోందని మండిపడ్డారు. దళితులు, గిరిజనులు, బడుగు బలహీన వర్గాల హాస్టల్ విద్యార్థుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి కొనసాగుతోందని విమర్శించారు. ఏడు సంవత్సరాలుగా గిరిజన కళాశాల అద్దె భవనంలో కొనసాగుతుండగా, ఇంకా ఎన్ని సంవత్సరాలు ఈ విద్యార్థులు అద్దె భవనాలలోనే విద్యను కొనసాగించాల్సి వస్తుందో ప్రభుత్వం చెప్పాలని ప్రశ్నించారు. ఎనిమిది నెలలుగా అద్దె రుసుము చెల్లింపులు ఎందుకు నిలిచిపోయాయని గణేష్ ప్రశ్నిస్తూ, విద్యార్థులు సంవత్సరాంత పరీక్షలకు సిద్ధమవుతున్న ఈ సమయంలో కళాశాల కార్యాలయానికి తాళం వేయడం అన్యాయమని ఖండించారు. విద్యార్థినులు రోడ్డుపైకి రావాల్సిన పరిస్థితి ఏర్పడితే ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని హెచ్చరించారు. అద్దె చెల్లింపు ప్రక్రియలో ఆర్‌సిఓ అప్రజాస్వామిక ధోరణి ప్రదర్శిస్తున్నాడని ఆరోపిస్తూ, శాతాల పేరుతో జాప్యం చేయడం తగదని అన్నారు. మంత్రులు తక్షణమే జోక్యం చేసుకుని అద్దె బకాయిలను విడుదల చేయాలని, గిరిజన బాలికల కళాశాలతో పాటు ఇతర హాస్టళ్లకు కూడా స్థిర భవనాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భనలో సిపిఎం నాయకులు మంథని లింగయ్య, బాబు, రవి తదితరులు పాల్గొన్నారు.

# భవిత శ్రీ ప్రశ్నార్థకం బంగారు భవిష్యత్తు అంధకారం

## ఉమ్మడి జిల్లాల్లో వేల సంఖ్యలో బాధితులు వైనం






వరంగల్. నవంబర్ 24(ఆకాంక్ష) : వరంగల్ కేంద్రంగా మొదట ఏర్పాటు చేసిన భవిత శ్రీ చిట్ ఫండ్ అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా శాఖలు, ఉప శాఖలుగా కార్యకలాపాలు నిర్వహించిన భవిత శ్రీ చిట్స్ సంస్థపై మోసపూరిత వ్యవహారాలు వరుసగా బయటపడుతున్నాయి. ఇప్పటికే వరంగల్ సహా పలుచోట్ల కేసులు నమోదవ్వగా, కొత్తగా భూపాలపల్లి జిల్లాలోకి కూడా ఈ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే..

చిట్యాల మండలం చల్లగరిగె గ్రామానికి చెందిన బాధిత దంపతులు దేవునూరి జయప్రద%-%రాములు దంపతులు సుబేదారి పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించడంతో మరో కేసు నమోదు అయింది. టీచర్ గా పనిచేస్తున్న రామకృష్ణ సూచనతో 27 నెలల చిట్ పేరు మీద మరో 23 నెలలు చెల్లింపులు జరపాలని నమ్మబలికినట్లు బాధితులు తెలిపారు. 2020 అక్టోబర్‌లో చిట్ కాలపరిమితి ముగిసినప్పటికీ, తమకు రావలసిన రూ. 15 లక్షలు తిరిగి ఇవ్వలేదని బాధితులు వాపోయారు. తాను పూచీకత్తుగా ఉంటానని రామకృష్ణ నాన్-జ్యుడిషియల్ స్టాంపుపై రాసి ఇచ్చినప్పటికీ, ముఖ్య మొత్తాన్ని చెల్లించకుండా రూ. 2 వడ్డీ చొప్పున కొంత కాలం వరకు మాత్రమే చెల్లింపులు జరిపినట్లు బాధితులు వివరించారు. తమ కూతురు వివాహం జరపాల్సి ఉన్న నేపథ్యంలో డబ్బులు అడిగినప్పుడు రూ. 12 లక్షలు మాత్రమే వస్తాయని, ఇందుకు 200 గజాల ప్లాట్ రిజిస్ట్రేషన్ చేస్తామని ఆశ చూపిన రామకృష్ణ అనంతరం మాట తప్పాడని బాధితులు ఆరోపించారు. పదేపదే అడిగిన తర్వాత మూడు నెలల అనంతరం రూ. 2.50 లక్షలు మాత్రమే అకౌంట్‌కు బదిలీ చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్లాట్ ఇస్తామని చెప్పి తిరిగి డబ్బులు పంపడం పై ప్రశ్నిస్తే రామకృష్ణ ప్రతి దాడికి దిగాడని, “మీరు చెల్లించిన డబ్బులు నాకు కావు చిట్ సంస్థ యాజమాన్యాన్ని అడగండి” అంటూ బెదిరింపులకు పాల్పడ్డాడని బాధితులు తెలిపారు. భవిత శ్రీ చిట్స్ ఛైర్మన్ గుండా ప్రకాష్ రావు, మేనేజింగ్ డైరెక్టర్ తాటిపల్లి శ్రీనివాస్, ఉద్యోగి సురేష్ లతో అనేక సార్లు సంప్రదించేందుకు ప్రయత్నించినా డబ్బులు తిరిగి ఇవ్వలేదని బాధితుల ఫిర్యాదులో పేర్కొన్నారు. వడ్డీ మినహాయించి ఇప్పటికీ రూ. 9.50 లక్షలు రావాల్సి ఉందని, సంబంధిత వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. సుబేదారి పోలీసులు ఈ మేరకు భవిత శ్రీ చిట్ ఫండ్ యాజమాన్యం మరియు ఏజెంట్ పై కేసు నమోదు చేశారు. అయితే చిట్ ఫండ్ చట్టం ప్రకారం...సభ్యుల వివరాలు..చిట్ విలువ, సభ్యుల సంఖ్య..డివిడెండ్ వివరాలు. ప్రభుత్వ రిజిస్ట్రేషన్ కార్యాలయ అనుమతి...చిట్ విలువకు సరిపడ డిపాజిట్ లేదా ఆస్థి భద్రత ఇవి తప్పనిసరి వీటిని ఆయా శాఖ అనుమతులు ఇచ్చే సమయంలో పరిశీలించిందా లేదా అనే అనుమానాలు తలెత్తుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్న బ్రాంచ్ లలో నియమ నిబంధనలు చిట్టి వివరాలు వాటికి సంబంధించిన వాటిని అసలు అధికారులు పరిశీలించారా లేదా అనే ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. అయితే దేవునూరి జయప్రదను సభ్యురాలిగా చేర్చేటప్పుడు అనుమతి తీసుకున్నారా? ఆయా బ్రాంచ్ చిట్స్‌కు తగిన డిపాజిట్లు చేశారా? ప్లాట్లు ఆఫర్ చేయడం చట్టబద్ధమా? అన్న అంశాలు ఇప్పుడు విచారణ పథంలో ఉన్నాయి. ఒకవేళ డిపాజిట్ లేదా చూపిన ఆస్థులు రికార్డులో ఉన్నట్లయితే, వాటిని వేలం వేసి బాధితులకు చెల్లించే మార్గం ఉంటుంది. లేకపోతే నిబంధనల ఉల్లంఘన, అక్రమ చిట్ నిర్వహణ కేసులు నమోదు కానున్నాయి.

**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేల కోట్ల కుంభకోణం...?**

రాష్ట్రవ్యాప్తంగా భవిత శ్రీ చిట్ సంస్థ నిర్వహించిన చిట్టీల సంఖ్య,బదిలీ చేసిన నగదు, లబ్ధిదారుల అసలు వివరాలు

పూర్తి స్థాయిలో పరిశీలిస్తే వేల కోట్ల రూపాయల కుంభకోణం బయటపడే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. ప్రస్తుతం బాధితులు పెరుగుతుండగా, విచారణ వేగవంతం చేయాలని జనవాణి గట్టిగా వినిపిస్తోంది. దీనిపై పూర్తి స్థాయి విచారణ చేపడితే అవినీతి కుంభకోణాలు బయటపడతాయని పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

# పోలీస్ వాహనాలను ఎల్లప్పుడూ మంచి కండీషన్లో ఉంచుకోవాలి

## - హెడ్ క్వార్టర్స్ లో పోలీసు వాహనాలను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



(ఆకాంక్ష న్యూస్)

భద్రాద్రి-కొత్తగూడెం, నవంబర్ 24: భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లాలోని అన్నీ పోలీస్ స్టేషన్లు, ఇతర అధికారుల వాహనాలను సోమవారం తనిఖీ చేశారు. భద్రాద్రి జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో పోలీస్ వాహనాల రవాణాధికారి ఆర్ఐ సుధాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పోలీస్ వాహనాలను ఎస్పీ తనిఖీ చేశారు. దీనిలో భాగంగా జిల్లాలోని పోలీస్ డ్రైవర్స్ సమస్యలు, డ్యూటీలో భాగంగా వారి పనితీరును గురించి ఎస్పీ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని అన్ని పోలీసు వాహనాలను మంచి కండీషన్లో ఉంచుకోవాలని డ్రైవర్లకు ఎస్పీ సూచించారు. ప్రతి వెహికల్ కండిషన్ను ఎస్పీ ప్రత్యేకంగా పరిశీలించారు. పోలీస్ శాఖలో డ్రైవర్లుగా పనిచేసే వారు ఖచ్చితంగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండడంలో పోలీసు వాహనాల డ్రైవర్ల పాత్ర చాలా కీలకమని అన్నారు. ప్రతీ డ్రైవర్ కు తమ వాహన పనితీరు గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. డ్రైవర్లు తమ విధుల పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వాహన తనిఖీల సమయాల్లో తగు జాగ్రత్తలను తీసుకోవాలని సూచించారు. అత్యవసర సమయాల్లో విధులు నిర్వర్తించేటప్పుడు ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహారిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని తెలిపారు. విధుల పరంగా ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,ఆర్ఐ ఎంటిఓ సుధాకర్ అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు , ఇతర అధికారులు పాల్గొన్నారు.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదు

## - పెద్దపల్లి డీసీపీ భూక్యా రామ్ రెడ్డి - ఖని వన్ టౌన్ సందర్శించిన డిసిపి

(ఆకాంక్ష న్యూస్)




కోల్ సిటి (గోదావరిఖని)నవంబర్ 24: చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదని పెద్దపల్లి డి సిపీ భూక్యా రామి రెడ్డి అన్నారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో ని గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ను డీసీపీ భూక్యా రామ్ రెడ్డి సోమవారం సందర్శించారు. పెద్దపల్లి జోన్ డీసీపీ గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తోలిసారిగా గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలోని గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సందర్శించిన డీసీపీ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, రిసెప్షన్ సెంటర్ సందర్శించి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పట్ల మర్యాదగా వ్యవహరించాలన్నారు. ఫిర్యాదుల సమస్య సత్వర పరిష్కారం కి కృషి చేయాలన్నారు. బాధితులకు పోలీసులు పై నమ్మకం,భరోసా కలిగే విధంగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ పరిధిలో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతాయి. స్టేషన్ పరిధిలో ఎన్నిసెక్టార్లు వున్నాయి, సెక్టార్‌వారిగా ఎస్.ఐలు నిర్వహిస్తున్న విధులు, వారి పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత సెక్టార్ ఎస్.ఐ లని అడిగి తెలుసుకున్నారు. గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలకు సంబంధించి క్రయ విక్రయాలపై స్టేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మత్తు పదార్థాల నియంత్రణకై నిరంతరం పనిచేయాలని నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని, ఇందుకొసం పట్టణంలో నిరంతం పోలీసులు పెట్రొలింగ్ నిర్వహించాలని స్టేషన్ అధికారులకు సూచించారు. డీసీపీ వెంట గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, సీఐ ఇంద్రసేన రెడ్డి, ఎస్ఐ భీమేష్, రమేష్, అనూష, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలి

## - ఓట్ల కోసమే చీరల పంపిణీ
## - 2500 రూపాయల హామీని మహిళలు ప్రశ్నించాలి.
## -బిఆర్ఎస్ ములుగు మండల అధ్యక్షుడు సాని కొమ్ము రమేష్ రెడ్డి




(ఆకాంక్ష న్యూస్)

ములుగు, నవంబర్ 24: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని మహిళలకు చీరలు ఇవ్వడం ఏంటని బిఆర్ఎస్ పార్టీ ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడచినా పండుగ సందర్భంలో కాకుండా స్థానిక సంస్థల ఎన్నికల ముందు చీరలు ఇవ్వడం ఎంతవరకు సమంజసమో ఆత్మ పరిశీలన చేసుకోవాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మహిళల ఓట్లకోసం తాపత్రయ పడుతున్నారని, మండలంలో ఉన్న మహిళలందరూ కలిసి మహాలక్ష్మి కింద ఇస్తానన్న 2500వేల రూపాయలు ఏమైనాయని కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించాలని ఆయన కోరారు. 6 గ్యారంటీ ల పేరుతో 420 హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గ్రామ గ్రామాన నిలదీయాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అబద్ధాలు చెప్పి స్థానిక సంస్థల్లో గెలవాలని చూస్తున్నారని తప్పుడు మాటలకు నమ్మి మోసపోవద్దని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచినా కూడా ఏ ఒక్క పథకం సక్రమంగా అమలు కాలేదని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు. పదేండ్ల అభివృద్ధికి, రెండు సంవత్సరాల విధ్వంసానికి మధ్య జరుగుతున్న ఎన్నికల్లో అభివృద్ధి చేసిన బిఆర్ఎస్ పార్టీనీ స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ములుగు వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, టౌన్ ప్రెసిడెంట్ చెన్న విజయ్, మండల ఉపాధ్యక్షుడు కవ్వంపల్లి బాబు, భూక్య అమర్ సింగ్, రాందాస్ దూడ బోయిన శ్రీనివాస్, గొర్రె రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయ బావుట ఎగరేయాలి

## - రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్
## - ధర్మపురి నియోజకవర్గ బిఆర్ఎస్ శ్రేణులకు దిశానిర్దేశం

(ఆకాంక్ష న్యూస్)



ధర్మపురి, నవంబర్ 24: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ విజయ బావుటా ఎగిరేయాలని, కార్యకర్తలంతా సమిష్టిగా కృషి చేయాలని రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ధర్మపురి నియోజకవర్గ పార్టీ శ్రేణులకు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయానికి నాయకులంతా కలిసి గ్రామాల వారీగా పార్టీ పరిస్థితి, అభ్యర్థుల విజయానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించుకోవాలన్నారు. పార్టీలో ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకరావాలని కోరారు. బీఆర్ఎస్ పాలనలో గ్రామాల్లో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు గూర్చి గడపగడపకు చేరవేయాలన్నారు. ప్రజల్లో బీఆర్ఎస్ పార్టీపై ప్రగాఢమైన నమ్మకం ఉందని, నాయకులు ఇప్పటి నుండే ప్రజలతో మమేకత పెంచుకోవాలని సూచించారు. పార్టీ నాయకులంతా ఎలాంటి తారతమ్య భేదాలు లేకుండా, బేషాజాలకు పోకుండా కలిసికట్టుగా నడవాలని,కాంగ్రెస్ ప్రభుత్వం కొన్ని హామీలను అమలు చేయడంలో విఫలమైన విషయాన్ని ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.

# బక్క జడ్సన్ అరెస్టుపై రిటైర్డ్ ప్రభుత్వ ఎంప్లాయిస్ ఖండన



(ఆకాంక్ష న్యూస్)

భద్రాద్రి-కొత్తగూడెం, నవంబర్ 24: రిటైర్మెంట్ బెనిఫిట్స్ సాధన కోసం మానవతావాదంతో పోరాటం చేస్తున్న సామాజిక కార్యకర్త, న్యాయవాది బక్క జడ్సన్ ను అరెస్టు చేయడం చాలా బాధాకరమని రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ ఏడాది మార్చి 2024 నుండి రిటైర్ అయిన ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల బెనిఫిట్స్ (రిటైర్మెంట్ బెనిఫిట్స్) చెల్లించడం కోసం రాష్ట్రవ్యాప్తంగా రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలలో భాగంగా సామాజిక కార్యకర్త, న్యాయవాది బక్క జడ్సన్ వారికి మద్దతుగా, స్వచ్ఛందంగా పోరాటం చేస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ ను కలిసి వినతి పత్రం సమర్పించేందుకు రాజ్ భవన్ కి వెళ్ళగా, లోపలికి అనుమతించకపోగా, ఆయనను అరెస్టు చేశారు. ఈ అరెస్టును ఖండించిన వారిలో రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ అధ్యక్షులు జి.ముత్యం, ముఖ్య ప్రతినిధులు వెంకటరమణమూర్తి, కనకదుర్గ, యశోద, జ్యోతిరాణి, రాజేశ్వరి, చంద్రకళ, ఉషా దేవి, వరలక్ష్మి, సురేష్, శ్రీనివాస్, నరసింహారావు తీవ్రంగా ఖండించారు.

# రేపటి నుండి ఖాజీపల్లిలో శ్రీ కాలభైరవ స్వామీ ఆలయ వార్షికోత్సవాలు

## - ఆలయ వ్యవస్థాపకులు తాళ్ళపల్లి రాజశేఖర్

(ఆకాంక్ష న్యూస్)



మెదక్, నవంబర్24: మెదక్ మండల పరిధిలోని కాజీపల్లి గ్రామంలో నెలకొన్న శ్రీ కాల భైరవ స్వామీ 15వ ఆలయ వార్షికోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు, హైకోర్టు సీనియర్ న్యాయవాది తాళ్లపల్లి రాజశేఖర్, కోశాధికారి తాళ్ళపల్లి రవిశేఖర్ లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, ఈనెల 26న (బుధవారం) నుండి 28(శుక్రవారం) వరకు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. 26న ఉదయం సుప్రభాతం, కవాటోత్ఘాటనం, మంగళ వాయిద్యాలు, శాంతిపాఠం, వేద స్వస్తి, గోపూజ, గణపతి పూజ, తదితర కార్యక్రమాలుంటాయని, అలాగే 27న ప్రాత:కాల పూజ, అవాహిత పూజా-హెూమం, సహస్ర ఘటాభిషేకం తదితర పూజలు, 28న నిర్మాల్య దర్శనం, ప్రాత:కాల పూజ, రుద్ర సహిత చండిహెూమం తదితర పూజలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉత్సవాల సందర్భంగా ప్రతీ రోజు భక్తులకు అన్న ప్రసాదాలు కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామీ వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని వారు కోరారు.

# లేబర్ కోడ్ల అమలుకు వ్యతిరేకంగా నేడు, రేపు నిరసన ఆందోళనలో పాల్గొనండి

## - 90కోట్ల శ్రామికులకు మోడి ద్రోహం
## - జీ.ఎల్.బి.కే.ఎస్. గౌరవాధ్యక్షులు సాదినేని



(ఆకాంక్ష న్యూస్)

ఇల్లెందు, నవంబర్ 24: లేబర్ కోడ్ ల అమలుకు వ్యతిరేకంగా 25న సింగరేణి బొగ్గుగనులపై కాంట్రాక్టు, పర్మినెంటు కార్మికులు నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలపాలని, 26న జిఎం ఆఫీసుల వద్ద ధర్నా చేయాలని గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం (జీ.ఎల్.బి.కే.ఎస్.) గౌరవాధ్యక్షులు సాదినేని వెంకటేశ్వర రావు కార్మికులకు విజ్ఞప్తి చేశారు. మోడీ ప్రభుత్వం 29కార్మిక చట్టాలను రద్దుచేసి తెచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లు అమలు చేయటానికి పూనుకోవటం 90 కోట్ల శ్రామికులకు ద్రోహం చేయడమేనని, కార్పొరేట్ల జపం చేస్తున్న సంగ్ పరివార శక్తులు, మోడిషా చర్యలో భాగమని ఆయన ఆరోపించారు. సోమవారం భద్రాద్రి జిల్లా ఇల్లందులో జరిగిన జీ.ఎల్.బి.కే.ఎస్. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సింగరేణి కార్మిక సంఘాలు జిఎల్ బికేఎస్,తెలంగాణ ఉద్యోగుల సంఘం, ఎస్జీకేఎస్,టిఎన్టియుసి ఆధ్వర్యంలో సింగరేణి వ్యాప్తంగా కార్మికులు ఆందోళన కార్యక్రమాలకు పూనుకోవాలన్నారు. ఈ సమావేశంలో జీ.ఎల్.బి.కే.ఎస్. జనరల్ సెక్రెటరీ జె.సీతారామయ్య, కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఎండి.రాసుద్దీన్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కే.సారంగ పాణి, కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రీజియన్ అధ్యక్షులు కొండపల్లి శ్రీనివాస్, కొప్పుల శ్రీనివాస్, బయ్యావరప్రసాద్, కాపుకృష్ణ, పోషం బాబు, ఇఫ్టుఏరియా కమిటీఅధ్యక్ష, కార్యదర్శులు రావూరి ఉపేందర్ రావు, డి.మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సిరిపురంలో మహిళా శక్తి చీరల పంపిణీ



(ఆకాంక్ష న్యూస్)

కోదాడ (సూర్యాపేట జిల్లా), నవంబర్ 24: కోదాడ నియోజకవర్గంలోని నడిగూడెం మండలం సిరిపురంలో సోమవారం ప్రజా పాలన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పొదుపు సంఘం మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరాలను పంపిణీ చేశారు. ఈ చీరాల పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ తాజా మాజీ సర్పంచ్ మొక్క లక్ష్మీవీణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి ఎనలేని ప్రాధాన్యత ఇస్తుందన్నారు. పంపిణీలో కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ శెట్టి జ్యోతి, పంచాయతీ కార్యదర్శి ఆర్.సతీష్ కుమార్, ఏపిఎం. దుర్గాప్రసాద్, సెర్ఫ్ సీసీ శ్రీను, సంఘ బంధం అధ్యక్షులు మొక్క నాగలక్ష్మి, ఆత్కూరి వినోద, వివోఏ లు దొంతగాని పుల్లమ్మ, కె.రామయ్య, గ్రామ పెద్దలు వెంపటి రామారావు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# దళిత యువకుడు రాజేష్ మృతిపై సమగ్ర విచారణ జరపాలి

## - కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి డిమాండ్



(ఆకాంక్ష న్యూస్)

సూర్యాపేట, నవంబర్ 24: సూర్యాపేట జిల్లా కోదాడ, చిలుకూరు పోలీసుల నిర్లక్ష్యం మూలంగా మృతి చెందిన కోదాడ హరిజనవాడలోని గాంధీనగర్ కు చెందిన దళిత యువకుడు కర్ల రాజేష్ మృతి పై సమగ్ర విచారణ జరపాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి డిమాండ్ చేశారు. కోదాడ పట్టణానికి చెందిన రాజేష్ జైలు నుండి పోలీసుల ద్వారా హాస్పిటల్ కి వెళ్ళిన దళిత బిడ్డ మృతి చెందితే ప్రభుత్వ అధికారులు కుటుంబాన్ని పరామర్శించక పోవడం సరికాదని, దళితుల పట్ల పోలీస్ అధికారుల చిన్న చూపు తగదని, రాజేష్ కుటుంబానికి ఇచ్చిన హామీలను వెంటనే నెర వేర్చాలన్నారు. సోమవారం కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కోదాడ గాంధీ నగర్ లోని కర్ల రాజేష్ తల్లి, తమ్ముడిని పరామర్శించి మృతికి సంబంధించిన వివరాలు తెలుసుకొని, రాజేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ, సీఎం రిలీఫ్ ఫండ్ లో అక్రమాలు జరిగాయనే పేరుతో రాజేష్ పై కేసు నమోదు చేయకుండా నాలుగు రోజులు విచారణ పేరుతో కోదాడ పోలీసులు ఇబ్బందులకు గురి చేశారని అన్నారు. రిమాండ్ చేయక ముందే అనారోగ్యంతో బాధపడుతున్న రాజేష్ కు సకాలంలో మెరుగైన చికిత్స అందించకపోవడంతో మృతి చెందారని, రాజేష్ మృతికి పోలీసులే బాధ్యత వహించాలని అన్నారు.

రాజేష్ పై ఎఫ్ఐఆర్ చేయకుండా, రాత్రి పూట ఇంటికి పంపకుండా స్టేషన్ లోనే ఉంచి నాలుగు రోజులు ఎలా విచారణ చేశారని ప్రశ్నించారు. విచారణ సమయంలో రాజేష్ ని కలవడానికి తల్లి వెళ్లిన సందర్భంలో కనీసం మాట్లాడకుండా చేశారని తెలిపారు. రాజేష్ పై మోపబడ్డ కేసుకు సంబంధించిన డబ్బులు పోలీసులు రికవరీ చేసి కూడా అతని తీవ్ర ఇబ్బందులు గురి చేసారని దాని మూలంగానే రాజేష్ ఆరోగ్యం దెబ్బతిని చనిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. పోలీస్ కేసు మోపబడి పోలీసుల విచారణను ఎదుర్కొన్న రాజేష్ జైల్లో నుండి హాస్పిటల్ కి వెళ్లి మృతి చెందితే కనీసం ప్రభుత్వ అధికారులు ఆ కుటుంబాన్ని పరామర్శించక పోవడం దుర్మార్గమన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి ప్రభుత్వం నుండి రావలసిన సహకారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. రాజేష్ మరణానికి కోదాడ చిలుకూరు పోలీసులే కారణమంటూ దళిత సంఘాలు ఆందోళన చేసిన ఫలితంగా ప్రకటించిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాజేష్ మృతిలో అడుగడుగున పోలీసుల యొక్క వైఫల్యం కొట్టొచ్చినట్టుగా కనబడు తుందన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తిని హాస్పిటల్లో చెకప్ చేయించకుండా రిమాండ్ చేయడం, జైలుకు తీసుకెళ్లాక ఆరోగ్యం బాగాలేదని పేరుతో హుజూర్నగర్, సూర్యాపేట ప్రభుత్వ హాస్పిటల్లో మరియు హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ లో చికిత్స అందించడం వంటి పరిణామాలు చూస్తే పోలీసుల నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతుందన్నారు. దళితుల పట్ల ప్రభుత్వ అధికారులకు, పోలీసులకు చిన్న చూపు తగదని అన్నారు. ఇప్పటికైనా రాజేష్ మృతిపై సమగ్ర విచారణ జరిపి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు టేకుల సుధాకర్, డి.దుర్గారావు సిఐటియు పట్టణ కన్వీనర్ మిట్టగడుపుల ముత్యాలు, దాసరి శ్రీనివాస్ కెవిపిఎస్ జిల్లా నాయకులు జంగపల్లి శ్రీను, రాజేష్ కుటుంబ సభ్యులు కర్ల రాజా, రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల భాగస్వామ్యం

## - పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ - రోడ్డుకి ఇరువైపులా గల పిచ్చి మొక్కలు తొలగింపు



(ఆకాంక్ష న్యూస్)

మందమర్రి, నవంబర్ 24: రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు భద్రతకు ప్రజల భాగస్వామ్యంతో పోలీసులు చర్యలు చేపట్టడం జరుగుతుందని పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా పట్టణ పోలీసులు సోమవారం మండలంలోని చిర్రకుంట, సారంగపెల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సారంగపల్లి - చిర్రకుంట గ్రామాల పరిధిలోగల బీటి రోడ్డుకు ఇరువైపుల పెరిగిన పిచ్చి మొక్కలను ప్రజల భాగస్వామ్యంతో తొలగించారు. రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కల వలన రహదారి వెడల్పు తగ్గిపోయి, ఎదురెదురుగా వచ్చే వాహనదారులకు దృష్టి గోచరత తగ్గి, రోడ్డు ప్రమాదం జరిగే అవకాశం ఎక్కువగా ఉన్నాయని గుర్తించి పోలీసులు చేపట్టిన ఈ కార్యక్రమానికి ఇరు గ్రామాల ప్రజలు, యువకులు పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా పాల్గొని, పోలీసులకు సహకరించారు. ఈ సందర్భంగా పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు నివారణ కోసం మందమర్రి - ఆవడం, చిర్రకుంట బీటీ రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను ప్రజల సహాయంతో తొలగించడం జరిగిందన్నారు. దీంతో రోడ్డు పూర్తి వెడల్పును పునరుద్ధరించి, రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని, సహకరించిన సారంగపల్లి, చిర్రకుంట గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, దీనికి ప్రతి పౌరుడి భాగస్వామ్యం, అంకితభావం అవసరమని స్పష్టం చేశారు. ప్రమాదాల నివారణ కోసం ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. రోడ్లపై నిర్ణీత వేగం పరిమితి పాటించడం అతి ముఖ్యమని, అతివేగం ప్రాణాలకు ప్రమాదకరమని స్పష్టం చేశారు. ముఖ్యంగా మద్యం సేవించడం వాహనం నడపడం చట్టరీత్య నేరమని, ఎట్టి పరిస్థితులను మద్యం తాగి వాహనం నడపవద్దన్నారు. అదేవిధంగా వాహనదారులు తమ డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సి, ఇన్సూరెన్స్ వంటి వాహన పత్రాలు ఎల్లప్పుడు వెంట ఉంచుకోవాలని సూచించారు. రహదారి మలుపుల వద్ద దృష్టి గోచరిత తక్కువగా ఉన్న ప్రదేశాల్లో మరింత అప్రమత్తంగా, నెమ్మదిగా వెళ్లాలన్నారు. పోలీసులు ప్రజల భద్రతకు నిరంతరం కృషి చేస్తారని తెలిపారు. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆయా గ్రామాల ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

## జిల్లా కలెక్టర్ కు టీ.ఎం.ఎస్.ఆర్.యు మంచిర్యాల శాఖ వినతి పత్రం

(ఆకాంక్ష న్యూస్)




మంచిర్యాల, నవంబర్ 24: కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రెజెంటేటివ్స్ యూనియన్ (టీ.ఎం.ఎస్.ఆర్.యు) మంచిర్యాల శాఖ ఆధ్వర్యంలో సోమవారం మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు సమస్యల పరిష్కారం కోసం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కమిటీ సభ్యులు లెక్కల సాగర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం నాలుగు కొత్త కార్మిక కోడ్ ల వలన దేశం లో ఉన్న కార్మిక వర్గానికి, మెడికల్ %ఽ% సేల్స్ రిప్రెజెంటేటివ్స్ తీవ్ర అన్యాయం జరుగుతుందని, యూనియన్ ఏర్పాటు చేసుకొనే హక్కును, న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేసే హక్కును కూడా కాలరాసేలా ఈ చట్టాలు ఉన్నాయని అలాగే మెడికల్, సేల్స్ రిప్రెజెంటేటివ్స్ కోసం ఏర్పాటు చేయబడిన సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ (ఎస్పీఇ) 1976 యాక్ట్ ను రద్దు చేయడంతో దేశ వ్యాప్తంగా పని చేస్తున్న మెడికల్, సేల్స్ రిప్రెజెంటేటివ్స్ కి కనీస వేతన చట్టం, బోనస్ చట్టం, గ్రాట్యుటీ చట్టం, ఇలాంటి ఎన్నో చట్టాల అమలు ప్రశ్నార్ధకంగా మారుతుందని తెలిపారు. మా డిమాండ్స్ అయినటువంటి కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ ని వెంటనే రద్దు చేయాలి, సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ (ఎస్పీఇ) 1976 యాక్ట్ ను పునరుద్దరించాలి, మరియు మెడికల్ అండ్ సేల్స్ రిప్రెజెంటేటివ్స్ కి చట్టబద్ధమైన పని విధానాలను రూపొందించాలని తెలిపారు.. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి మా సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనిచో దీనికి వ్యతిరేకంగా మెడికల్, సేల్స్ రిప్రెజెంటేటివ్స్ పని ప్రదేశాలలో నవంబర్ 24, 25, 26 తేదీలలో రాష్ట్ర మరియు దేశవ్యాప్తంగా నల్ల బ్యాడ్జ్ లు ధరించి పని చేస్తారని అవసరమైతే ధర్నాలు, నిరసనలు, చేస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో టీ.ఎంఎస్ఆర్.యు రాష్ట్ర కమిటీ సభ్యుడు సాగర్ రెడ్డి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కుమార్, సంతోష్, ఉపాధ్యక్షులు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకు జాతీయస్థాయి గుర్తింపు రావడంలో జిల్లా కలెక్టర్ కృషి అభినందనీయం

(ఆకాంక్ష న్యూస్)

మంచిర్యాల, నవంబర్ 24: కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి 6వ జల పురస్కారాలలో భాగంగా మంచిర్యాల జిల్లాకు జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకువచ్చిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మహిళా సంఘాల సభ్యులతో కలిసి శాలువతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జాతీయ స్థాయి పురస్కారాలలో మొదటి 3 స్థానాలలో మంచిర్యాల జిల్లా స్థానం సంపాదించి అవార్డుతో పాటు 2 కోట్ల రూపాయల నగదు పురస్కారాన్ని పొందింది.





# పేదలందరికీ సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం - మంత్రి జూపల్లి

(ఆకాంక్ష న్యూస్)

నిర్మల్, నవంబర్ 24: ఇండ్లు లేని పేదలందరికీ సొంత ఇంటి కలను నెరవేర్చడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ, జిల్లా ఇంఛార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. సోమవారం బైంసా మండలం ఎగ్గాం గ్రామంలో కండేక కవిత, ధర్మపాల్ దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్లలో ఒకదాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు, ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, ముధోల్, ఖానాపూర్ ఎమ్మెల్యేలు పవార్ రామారావు పటేల్, వెడ్మ బొజ్జు పటేల్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఇంటిలేని పేద కుటుంబాల కోసం ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా ప్రతి అర్హ కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తోంది. పేదల గృహసాధన లక్ష్యంగా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి, ప్రజాప్రతినిధులు లబ్ధిదారులను శాలువాలతో సన్మానించారు. ప్రారంభోత్సవంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# పేదరికం తగ్గాలంటే మహిళల చేతిలో డబ్బు ఉండాలి

## రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క)

(ఆకాంక్ష న్యూస్)

జయశంకర్‌భూపాలపల్లి, నవంబర్ 22 : పేదరికం తగ్గాలంటే మహిళల చేతిలో డబ్బు ఉండాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. సోమవారం గోరికొత్తపల్లి మండల కేంద్రంలో గ్రామీణ అభివృద్ధి శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా సమాఖ్య సంఘాల మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ పేదరికం తగ్గాలంటే మహిళ ల చేతిలో డబ్బు ఉండాలని, మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని తెలిపారు. తెలంగాణలో అడబిడ్డలకు చీరలు సారే ఇవ్వడం అనవాయితి అని మహిళలు సంతోషంగా ఉంటే ఇల్లు సంతోషంగా ఉంటుందని అన్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా మహిళా సంఘాలకు 27 వేల కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు అందించామని తెలిపారు. ఉక్కు మహిళ ఇందిరాగాంధీ స్ఫూర్తితో మహిళలు ధైర్యంగా, ఆర్థికంగా ఎదగాలని ఇందిరా మహిళా శక్తి అని పేరు పెట్టడం జరిగిందని అన్నారు. మహిళలు ఆకాశంలో సగమని, పురుషులతో సమానంగా అభివృద్ధి సాధించాలని సూచించారు. మన్నిక నాణ్యత కలిగిన చీరెలు పంపిణీ చేస్తున్నామని సిరిసిల్లలో మహిళా సంఘాల సభ్యులు పరిశీలించి నీలి రంగులు చీరెలు ఎంపిక చేసినట్లు మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రతి మహిళ మహిళా సంఘాల్లో చేరాలని పిలుపునిచ్చారు. మహిళా సంఘంలో సభ్యులుగా ఉంటే మహిళలకు భరోసా అని తెలిపారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు ద్వారా వ్యాపారాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఇప్పటివరకు ఇందిరమ్మ ఇండ్లకు 6 కోట్ల రూపాయలు రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. పకడ్బందీగా చీరెలు పంపిణీ చేస్తున్నామని ఆధార్, ఫోటో తీసుకుంటున్నామని వివరించారు. కష్టాలు శాశ్వతం కాదని, కన్నీళ్లు పెట్టుకోవద్దని ధైర్యంగా ఉండాలని అన్నారు. మహిళలంటే శక్తి, యుక్తి ఉండాలని స్పష్టం చేశారు. మహిళలు ఆర్థికంగా పరిపుష్టి సాధించాలనే ఉద్దేశంతో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, సోలార్ విద్యుత్తు కేంద్రాలు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సులు, మీసేవ కేంద్రాలు ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ క్యాంటీన్లు వంటి అంటే అనేక సంక్షేమ పథకాలను మహిళల పేరున మంజూరు చేస్తున్నామని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. మూడున్నర ఎకరాలు ప్రభుత్వ భూమి ఉంటే ఒక మెగావాట్ సామర్థ్యం కలిగిన సోలార్ విద్యుత్తు ఉత్పత్తి కేంద్రం మహిళల పేరున మంజూరు చేయనున్నట్లు తెలిపారు. సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అవసరమైన 6 కోట్ల రుణాన్ని వడ్డీలేని రుణాన్ని అందించనున్నట్లు తెలిపారు. మహిళలు ఈ పథకం ద్వారా ఆర్థికాభివృద్ధి సాధనకు అవకాశం కలుగుతుందని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతున్నట్లు తెలిపారు. మహిళలు ఆర్థికంగా బలోపేతమై పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలన్నదే. ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కొత్తపల్లి గోరి, చిట్యాల, గణపురం, శాయంపేట మండలాలలో మహిళల పేరున పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 6 బస్సులను మహిళా సంఘాలకు ఇచ్చామని వారికి నెలకు 70 వేల వరకు ఆదాయం వస్తున్నట్లు తెలిపారు. రాజీవ్ యువ వికాసం ద్వారా రుణాలు అందించనున్నామని, రుణాలను. సద్వినియోగం చేసుకొని పాడి యూనిట్లు వంటి వ్యాపార యూనిట్లు ఏర్పాటు చేసుకోవాలని ఆయన తెలిపారు. గణపురంలో 250 కోట్లతో మిర్చి నుండి ఆయిల్ తీసే పరిశ్రమ, అలాగే గాంధీనగర్లో 200 కోట్లతో హైదరాబాద్, వరంగల్ కార్పొరేట్ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం చేపట్టనున్నామని వివరించారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉచిత బస్సు పథకాన్ని ప్రవేశపెట్టామని ఇందుకోసం నెలకు ప్రభుత్వానికి 400 కోట్ల రూపాయలు భారం పడుతున్నట్టు తెలిపారు. సంవత్సరానికి 4 వేల కోట్లు భారం అయినప్పటికీ ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని పటిష్టంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. సన్నవడ్లకు 500 రూపాయలు బోనస్ కూడా ఇస్తున్నామన్నారు. నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. మండల ప్రజలకు అత్యవసర సేవలకు అంబులెన్స్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆడబిడ్డల ఆశీస్సులు ఈ ప్రభుత్వానికి ఉండాలని ఆయన తెలిపారు. మండలంలో రైతులు పొలాలకు వెళ్లేందుకు పంచాయతీరాజ్ శాఖ నుండి 52 కోట్ల రూపాయలు సీతక్క మంజూరు చేసినందుకు అభినందనలు తెలిపారు.

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి మంచి పథకమని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించి అన్ని జిల్లాల్లోని మహిళ సంఘాలకు చీరలు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. మహిళా శక్తి ద్వారా మహిళలు అభివృద్ధి సాధించాలని ఆయన స్పష్టం చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ద్వారా పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. మహిళల పేరుతో క్యాంటీన్లు ఏర్పాటు చేశామన్నారు. మహిళలకు సోలార్, పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయనున్నామని, అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాలు కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లా యంత్రాంగం మహిళల ఆర్థికాభివృద్ధికి అండగా ఉంటుందని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, తహసిల్దార్ లక్ష్మీ రాజయ్య, ఎంపీడీవో రాంప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్, సింగిల్ విండో చైర్మన్, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ఐ.ఎఫ్.టి.యు. ఆద్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం

## - నాలుగు లేబర్ కోడ్ ల అమలు ప్రకటన విరమించుకోవాలని డిమాండ్

(ఆకాంక్ష న్యూస్)

భద్రాద్రి–కొత్తగూడెం, నవంబర్ 24: ఎన్డీఏ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే అమలు చేయాలనే ప్రకటనను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ.ఎఫ్.టి.యు.) జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం కొత్తగూడెంలో ఎక్స్ఛేంజ్ ఆఫీస్ రోడ్డుపై కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐ.ఎఫ్.టి.యు. రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వరరావు, కొత్తగూడెం ఏరియా కార్యదర్శి ఎన్.సంజీవ్ లు మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లు కొట్లాడి సాధించుకున్న కార్మిక హక్కులను, 44 లేబర్ చట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకురావడాన్ని వ్యతిరేకిస్తూ అనేక కార్యక్రమాలు నిర్వహించిందన్నారు. నాలుగు లేబర్ కోడ్లను రాష్ట్రాలలో అమలు కానివ్వకుండా అనేక ఉద్యమాలు నిర్వహించిందన్నారు. ఈ నాలుగు లేబర్ కోడ్ ల వల్ల 12 గంటల పని విధానం అమలులోకి వస్తుందని, కార్మికుల సెలవులు తీసివేయబడతాయని, యూనియన్ పెట్టుకునే అర్హతను కోల్పోతారని, కార్మికులకు నష్టం చేసే ఈ చట్టాలను వ్యతిరేకించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎఫ్.టి.యు. నాయకులు రామకృష్ణ, నరసింహ, కృష్ణ భగవాన్, జవహర్ లాల్, యాకన్న, నాగమణి, కరుణ, లక్ష్మి, గంగ,తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు నష్టం చేసే 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలి

## - దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు దోచి బెట్టడానికే నాలుగు లేబర్ కోడులు
## - 4 లేబర్ కోడలను రద్దుకు దశలవారీగా పోరాటాలు
## - ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి రమేష్



(ఆకాంక్ష న్యూస్)

భూపాలపల్లి, నవంబర్ 24: కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ, కార్మిక సంఘాల ప్రమేయం లేకుండానే కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడులను ఏర్పాటు చేయడం యావత్ కార్మిక లోకానికి తీరని నష్టమని వెంటనే కార్మికులకు నష్టం చేసే 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ )బ్రాంచ్ సెక్రటరీ మోట పలుకుల రమేష్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రమేష్ మాట్లాడుతూ, దేశ సంపదను కార్పోరేట్ కంపెనీలకు దోచిపెట్టడానికే కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మికులకు నష్టం కలిగించే నూతనంగా నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చిందని తీవ్రంగా విమర్శించారు. అనేక సంవత్సరాలుగా కార్మిక సంఘాలు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజించి అమలు చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీహార్ ఎన్నికల్లో బిజెపి కూటం గెలవడంతో రెక్కలొచ్చిన పక్షులాగా ఈ కార్మిక చట్టాలను దేశ కార్మికులపై రుద్దిందని అన్నారు. బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారులు బ్రాహ్మణులకు సంబంధించిన పార్టీ అని, పార్లమెంట్లో పని చేసే ఎంపీలంతా ఆ వర్గాలకు పెట్టుబడిదారులకు ప్రయోజనం కల్పించే విధంగా పనిచేస్తున్నారని ఆరోపించారు. ఇటీవల కాలంలో ఎల్ఐసికి సంబంధించిన 32,000 కోట్ల ఎల్ఐసి డబ్బులను ఆదాని కంపెనీలో పెట్టుబడి పెట్టడం కోసం ప్రయత్నం చేస్తుందన్నారు. సింగరేణి ప్రావిడెంట్ పండ్ దేశంలో ఉన్న బొగ్గు బ్లాక్ లన్ని ఆదాని, అంబానీలకు కట్టబెట్టిందని ఈ నూతన కోడ్ ల వల్ల కార్మికులు కోర్టులకు వెళ్లే అవకాశం లేదని కార్మికులు సమ్మె చేసి తన హక్కులను సర్వం కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. సమస్యలపై కార్మికుల ప్రశ్నించడానికి ఆస్కారం లేకుండా కార్మికుల యొక్క హక్కులైన బేర సారాలను కూడా కోల్పోతున్నారని అన్నారు. అదేవిధంగా జీతభత్యాలు, వేజ్ బోర్డు లాంటివి కూడా కనుమరుగయ్యే ప్రమాదం ఉందన్నారు. బిజెపి అవలంబిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ సింగరేణి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో 26న దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు బి ఎం ఎస్ తప్ప భారీ ప్రదర్శనలకు ఆందోళనలకు పిలుపునివ్వడం జరిగిందని, అందులో భాగంగా సింగరేణి వ్యాప్తంగా యాజమాన్యానికి మెమోరండాలు ఇవ్వడం జరిగిందని, సింగరేణి కార్మిక వర్గం దేశీయ, కార్మిక వర్గంఒక్కటవ్వాలని ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని వెనక్కి తీసుకునే విధంగా జరగబోతున్న అన్ని పోరాటాల కార్మికులు, కార్మిక సంఘాలన్నీ సంఘీభావంగా సంఘటితంగా పోరాడవలసిన అవసరం ఉందని కార్మిక కోడ్ లను వెనక్కి తీసుకునే అంతవరకు దశలవారీగా పోరాటాలు ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా రమేష్ హెచ్చరించారు. సింగరేణి వ్యాప్తంగా 26 న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, మెమోరండం అందజేసి సాయంత్రం జీఎం కార్యాలయం ఎదుట ధర్నా ఉంటుందని, కార్మిక వర్గం 26న జరిగే ఆందోళన పోరాటాలలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గురిజేపల్లి సుధాకర్ రెడ్డి, ఏఐటీయూసీ సిపిఐ నాయకులు సోతుకు ప్రవీణ్ కుమార్, క్యాథరాజు సతీష్, జోసఫ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు వెన్నుపోటు పొడిచిన బీజేపీ పాలకులు

## - ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్
## - ఇల్లందు గనులపై ఏఐటీయుసి నిరసనలు అధికారులకు వినతిపత్రం అందజేత



(ఆకాంక్ష న్యూస్)

ఇల్లందు, నవంబర్ 24: బీజేపీ ఆద్వర్యంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక సంక్షేమ చట్టాలను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా నూతన నాలుగు లేబర్ కోడ్ లు తేవటం దురదృష్టకరమని సింగరేణిలో గుర్తింపు సంఘమైన ఏఐటియుసి ఇల్లెందు ఏరియా బ్రాంచ్ కార్యదర్శి ఎండి.నజీర్ అహ్మద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏఐటియుసి ఆద్వర్యంలో సోమవారం భద్రాద్రి జిల్లా ఇల్లందు ఏరియాలోని జెకెఒసి, జెకె5ఓసి ,ఎస్ అండ్ పీసీ, సివిల్, ఏరియా వర్క్ షాప్, ఏరియా స్టోర్, ఏరియా హస్పిటల్ వద్ద ధర్నాలు నిర్వహించి సంబందిత అధికారులకు వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్బంగా నజీర్ అహ్మద్ మాట్లాడుతూ, బ్రిటిష్ ప్రభుత్వంతో పోరాడి దేశానికి స్వతంత్రం వచ్చిన భారత ప్రభుత్వంలో కార్మిక సంఘాల పోరాటాలు ఫలితంగా 29 కార్మిక చట్టాలను 1930 నుండి 1950 వరకు కార్మికులకు సంక్షేమం కోసం చట్టాలను సాధించుకుంటే బిజెపి పాలకులు కార్మికులకు వెన్ను పోటు పొడిచారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ బేరర్స్ కొంగర వేంకటేశ్వర్లు, ఏఐటియుసి జిల్లా సమితి సభ్యులు గుగులోత్ కృష్ణ, ఫిట్ కార్యదర్శులు దాట్ల వేంకటేశ్వర్లు, వి.జయరాజ్, జక్కుల శ్రీనివాస్, నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి, కలవల సిద్దార్థ్, చాంద్ షాష, చిక్కా శ్రీనివాస్, పెరుగు వేంకటేశ్వర్లు, పి.యుగేందర్, అజ్మీరా కిషోర్, సామల శ్రీనివాస్, బట్టు రవి, గుగ్గిల్ల శ్రీనివాస్, చెరుకు సారయ్య, వెంకటనర్సయ్య, ప్రసాద్ రెడ్డి, రాజు, వేంకట్ రెడ్డి, ఎస్.రవి, కరణా శంకర్, అనిత, రజనీ, చంద్రకళ ,శాంతి, జరినా తదితరులు పాల్గొన్నారు.

# వడ్డీ లేని రుణాల పంపిణీ ద్వారా మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి

## - రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క.




(ఆకాంక్ష న్యూస్)

మంచిర్యాల, నవంబర్ 24 : మహిళలకు వడ్డీ లేని రుణాల పంపిణీ ద్వారా ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించడం జరుగుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. సోమవారం రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెర్ప్ సిఈఓ దివ్య దేవరాజన్, ప్రణాళిక శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధ ప్రకాష్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, గ్రామీణ అభివృద్ధి అధికారులు, గృహ నిర్మాణ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధి, సంక్షేమం కోసం అనేక చర్యలు చేపడుతుందని, ఇందులో భాగంగా ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. చీరల నాణ్యత బాగుందని ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని తెలిపారు. మహిళల అభివృద్ధికి మరో అడుగు ముందుకు వేస్తూ వడ్డీ లేని రుణాలు మహిళలకు పెద్ద ఎత్తున అందించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. నవంబర్ 25వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా మరొక విడత పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, ప్రతి శాసనసభ నియోజకవర్గంలో మహిళా సమాఖ్యలను భాగస్వామ్యం చేస్తూ నిధుల విడుదల కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, చీరల పంపిణీ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతుందని, వడ్డీ లేని రుణాలు ప్రభుత్వ హయాంలో పునః ప్రారంభించడం జరిగిందని తెలిపారు. మహిళా సమాఖ్య సభ్యులు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను విజయవంతం చేసే దిశగా సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. వడ్డీ లేని రుణ పథకంలో భాగంగా 304 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగిందని, మండల, గ్రామ సమాఖ్య సభ్యులతో నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ప్రజా ప్రతినిధుల సమక్షంలో సమావేశాలు నిర్వహించాలని, ప్రతి సభ్యురాలికి నగదు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి శాసనసభ నియోజకవర్గంలో నిర్వహించే వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంపై ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. రెండు పడక గదల ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలని, ఇల్లు లేని అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే కేటాయించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని శాసనసభ్యులు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సమాఖ్య సభ్యుల సమన్వయంతో విజయవంతం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ను సన్మానించిన ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు

(ఆకాంక్ష న్యూస్)

పాల్వంచ, నవంబర్ 24: జల శక్తి అవార్డును అందుకొని జిల్లా ప్రతిష్టను దేశస్థాయిలో ఇనుమడింపజేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సోమవారం సన్మానించారు. ఐడీఓసీ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కు శాలువా కప్పి ఎలక్ట్రానిక్ మీడియా విలేఖరులు సత్కరించారు.



# ఆరోగ్యం



## ఆరోగ్యంగా ఉండాలంటే ఏ టైంలో తినాలి? ఈ సమయంలో తింటే గుండె సేఫ్!

ఆరోగ్యమే మహాభాగ్యం అని మన పెద్దలు చెబుతుంటారు. ముఖ్యంగా కరోనా తర్వాత అందరికీ ఈ విషయం బాగా అర్థం అయింది. ఆరోగ్యంగా ఉండాలంటే తీసుకునే ఆహారం మెయిన్. మంచి ఆహారం ద్వారా మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. అయితే ఆహారంలో పోషక నాణ్యతతో పాటు, తినే సమయం కూడా చాలా ముఖ్యమైనది. సమయానికి తినకపోతే అనేక ఆరోగ్య సమస్యలను ఏరికోరి కొని తెచ్చుకున్నట్లే. కరెక్ట్ టైంకి ఆహారం తీసుకోకపోతే అది గుండె జబ్బులకు కూడా కారణమవుతుందని ఓ అధ్యయనంలో తేలింది. రోజులో మొదటి,చివరి భోజనం ముందుగానే తినడం వల్ల హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించవచ్చంట.

తినడానికి బెస్ట్ టైం ఇదే బార్సిలోనా ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ హెల్త్ 103,389 మంది మీద ఫ్రాన్స్ లో ఓ అధ్యయనం నిర్వహించింది. ఈ అధ్యయనంలో పాల్గొన్నవారు వారి జీవనశైలి, శారీరక శ్రమతో పాటు వారి రోజువారీ ఆహారం, పానీయాల వినియోగం గురించి కూడా వివరించారు. రోజులో మొదటి భోజనం చేసే సమయాన్ని ఆలస్యం చేసే ప్రతి అదనపు గంట %జఎణ% ప్రమాదాన్ని పెంచుతుందని ఈ అధ్యయనం తెలిపింది. చివరి భోజనం సమయంలో ఆలస్యం అయిన ప్రతి అదనపు గంట.. సెరెబ్రోవాస్కులర్ వ్యాధి ప్రమాదాన్ని పెంచుతుందని తెలిపింది. రాత్రి 8 గంటల ముందు భోజనం తినడం కంటే రాత్రి 9 తర్వాత చివరి భోజనం ప్రమాదాన్ని 28 శాతం పెంచుతుంది. ఉదయాన్నే బ్రేక్ పాస్ట్ ని 8 గంటల కంటే ముందు, నైట్ డిన్నర్ ని కూడా 8 గంటల లోపు తినేయడం మంచిదట. ఈ అధ్యయనం ఆధారంగా మొదటి భోజనం సమయంలో స్థిరమైన పద్ధతిని అవలంబించాలి. చాలామంది పొద్దున్నే బ్రేక్ ఫాస్ట్ చేయకుండా డైరక్ట్ గా లంచ్ చేసేస్తుంటారు. అయితే బ్రేక్ ఫాస్ట్ దాటవేయడం కంటే ముందుగానే తినడం మంచిది. చివరి భోజనం, రాత్రి ఉపవాసం వ్యవధిని పెంచడం మరింత ప్రయోజనకరంగా ఉంటుందని డాక్టర్లు సలహా ఇస్తున్నారు.

నైట్ షిఫ్ట్ లో ఇలా రాత్రి షిఫ్టులో పని చేస్తున్నప్పుడు ఎప్పుడు తినాలనేది అనే విషయం గురించి చాలామందిలో గందరగోళం ఉంటుంది. ఆకలి స్థాయిలు ఆహార ఎంపికలను ప్రభావితం చేస్తాయి. షిఫ్ట్ ప్రారంభానికి 2-3 గంటల ముందు సమతుల్య భోజనం తీసుకోవాలని వైద్యులు సిఫార్సు చేస్తున్నారు. ఈ భోజనంలో కొంత ప్రోటీన్,ఫైబర్ ఉండాలి. ప్రోటీన్, ఫైబర్ సంతృప్తిని అందించడమే కాకుండా మిమ్మల్ని శక్తివంతంగా ఉంచుతాయి.

ఎలా ఆరోగ్యంగా ఉండాలి శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడానికి, కీళ్లను ద్రవపదార్థం చేయడానికి,శరీరం నుండి వ్యర్థ పదార్థాలను బయటకు పంపడానికి పుష్కలంగా ద్రవాలు త్రాగాలి. మలబద్ధకాన్ని నివారించడానికి బాగా హైడ్రేటెడ్ గా ఉండటం కూడా చాలా ముఖ్యం. తక్కువ నీరు త్రాగడం ఏకాగ్రత, చురుకుదనం, స్వల్పకాలిక జ్ఞాపకశక్తిపై ప్రతికూల ప్రభావాలను కలిగిస్తుంది.

కెఫిన్

ఈ రోజుల్లో రాత్రి షిఫ్టులలో పనిచేసే వ్యక్తులు కాఫీలు ఎక్కువగా తాగుతుంటారు. కాఫీలో కెఫిన్ ఉంటుంది. ఎక్కువ కెఫిన్ నిద్రపై చెడు ప్రభావాన్ని చూపుతుంది. నిపుణులు మీ షిఫ్ట్ ముగియడానికి నాలుగు నుండి ఎనిమిది గంటల ముందు కెఫీన్‌కు దూరంగా ఉండాలని సిఫార్సు చేస్తున్నారు. తద్వారా మీరు ఇంటికి వచ్చే సమయానికి కెఫిన్ ప్రభావాలు అరిగిపోతాయి, నిద్రకు అంతరాయం కలిగించవు.

## కందగడ్డ ఫ్రై

కందగడ్డ అనేది దుంప జాతికి చెందిన ఒక కూరగాయ. ఇది మనదేశంలో విస్తృతంగా పండించబడుతుంది. కందగడ్డను అనేక వంటకాల్లో ఉపయోగిస్తారు. కందగడ్డలో అనేక పోషకాలు, ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి. కందగడ్డ.. జీర్ణ సంబంధిత సమస్యలను నివారిస్తుంది,గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది,రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రిస్తుంది,బరువు తగ్గడానికి సహాయపడుతుంది,కీళ్ల నొప్పులను తగ్గిస్తుంది,ఎముకలను బలపరుస్తుంది. కందగడ్డను ఎక్కువగా తినడం వల్ల కడుపు నొప్పి లేదా గ్యాస్ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి మితంగా తీసుకోవడం మంచిది. కందగడ్డ వేపుడు రుచికరమైన వంటకమే కాకుండా ఆరోగ్యానికి కూడా అనేక ప్రయోజనాలను అందిస్తుంది. కందగడ్డ వేపుడు ఎలా చేసుకోవాలి, దీని తయారీకి ఏమేం పదార్థాలు కావాలో ఇక్కడ చూడండి.



కందగడ్డ వేపుడు తయారీకి కావాల్సిన పదార్థాలు -కందగడ్డ - 500 గ్రాములు -నూనె - వేయించడానికి సరిపడా -ఉప్పు - రుచికి సరిపడా -పసుపు - 1/2 టీ స్పూన్ -కారం - 1 టీ స్పూన్ -ధనియాల పొడి - 1 టీ స్పూన్ -జీలకర్ర పొడి - 1/2 టీ స్పూన్ -అల్లం వెల్లుల్లి పేస్ట్ - 1 టీ స్పూన్ -కరివేపాకు - కొన్ని రెమ్మలు కందగడ్డ వేపుడు తయారీ విధానం -ముందుగా కందగడ్డను శుభ్రంగా కడిగి, తొక్క తీసి, చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి. -కట్ చేసిన ముక్కలను ఒక గిన్నెలో వేసి అందులో ఉప్పు, పసుపు వేసి బాగా కలపాలి. -స్టవ్ మీద కుక్కర్ పెట్టి అందులో కందగడ్డ ముక్కలు మరియు కొద్దిగా నీరు వేసి 2-3 విజిల్స్ వచ్చే వరకు ఉడికించాలి. -ఉడికించిన ముక్కలను నీటిని వడగట్టి చల్లారనివ్వాలి. -ఒక పాన్‌లో నూనె వేసి వేడి చేయాలి. -వేడి నూనెలో కరివేపాకు వేసి వేయించాలి. -తర్వాత అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి పచ్చి వాసన పోయే వరకు వేయించాలి. -ఇప్పుడు ఉడికించిన కందగడ్డ ముక్కలు, కారం, ధనియాల పొడి, జీలకర్ర పొడి, ఉప్పు వేసి బాగా కలపాలి. -ముక్కలు బంగారు రంగు వచ్చే వరకు వేయించి స్టవ్ ఆఫ్ చేసేయండి. -వేడి వేడి కందగడ్డ వేపుడు రెడీ. కందగడ్డ వేపుడులో రకాలు కందగడ్డ వేపుడును వివిధ రకాలుగా తయారు చేయవచ్చు. కొన్ని ప్రసిద్ధ రకాలు ఇక్కడ చూడండి. మసాలా కందగడ్డ వేపుడు.. ఇందులో వివిధ మసాలాలు ఉపయోగిస్తారు. పెరుగు కందగడ్డ వేపుడు..ఇందులో పెరుగు ఉపయోగిస్తారు. వేరుశెనగ కందగడ్డ వేపుడు..ఇందులో వేరుశెనగలు ఉపయోగిస్తారు.

## హొటల్ స్టైల్ 'పొడి ఇడ్లీ' ఇంట్లోనే..



మసాలా ఇడ్లీ, తవా ఇడ్లీ, కారం ఇడ్లీ, ఘీ ఇడ్లీ ఇలా ఎన్నో రకాల ఇడ్లీలు తినే ఉంటారు. కానీ ఎప్పుడైనా హొటల్ స్టైల్‌లో పొడి ఇడ్లీ ఎప్పుడైనా తిన్నారా? మిగిలిపోయిన ఇడ్లీలతో చేసే ఈ పొడి ఇడ్లీ రుచి అమోఘంగా ఉంటుంది. ఒక్కసారి వాటిపై కొంచెం నెయ్యి తగిలించి తింటే ఆ రుచి ఇంకా వేరే లెవెల్ అని చెప్పుకోవచ్చు. ఇది చదువుతుంటేనే నోట్లో నీళ్లు ఊరుతున్నాయి కదూ. అయితే ఈ ఇడ్లీని ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.

పొడి ఇడ్లీ చేయడానికి కావలసిన పదార్థాలు: మిగిలిపోయిన ఇడ్లీలు (చిన్న ముక్కలుగా కోసినవి) నూనె ఆవాలు మినపప్పు కరివేపాకు పప్పుల పొడి (ధాల్, చనాలు మొదలైనవి) సన్నగా తరిగిన కొత్తిమీర రుచికి తగినంత ఉప్పు రుచికి తగినంత కారం

తయారీ విధానం: ముందుగా ఒక పాన్‌ను స్టవ్‌పైన పెట్టుకోవాలి. ఆ పాన్ వేడెక్కిన తరువాత దానిపై నూనె పోసుకోవాలి. నూనె వేడయ్యాక దానిపై ఆవాలు వేసుకోవాలి. ఆ తరువాత మినపప్పు, కరివేపాకులు కూడా వేసుకొని కాసేపు వేయించుకోవాలి. ఇప్పుడు చిన్న చిన్న ముక్కలుగా కోసుకొని పెట్టుకున్న ఇడ్లీలు వేసుకోవాలి. ఇడ్లీలు బాగా ఫ్రై అయ్యాక.. ఆ ఇడ్లీల ఫ్రైతో పప్పుల పొడి, రుచికి తగినంత కారం, రుచికి తగినంత ఉప్పు వేసుకొని బాగా కలుపుకోవాలి. ఆ తరువాత దానిలో సన్నగా తరిగిన కొత్తిమీర వేసుకుంటే పొడి ఇడ్లీ సిద్ధమైనట్లే. వీటిని ఓ ప్లేట్‌లో సర్వ్ చేసుకుంటే ఎంతో రుచికరమైన పొడి ఇడ్లీ సిద్ధమైనట్లే. దీనిపై ఒక్క చుక్క నెయ్యి వేసుకొని తింటే.. నా సామిరంగా నాలుక లాపలపలాడాల్సిందే.

## బరువు తగ్గడంలో గేమ్ ఛేంజర్..' బీట్ రూట్ సలాడ్' ఇలా చేసుకోండి






అలియా భట్ బాలీవుడ్ లో ప్రముఖ హీరోయిన్. అందం, అధ్భుత నటనతో మెప్పించే అలియా భట్ శాఖాహారి. అయితే నాన్ వెజ్ ని కొంతకాలం తిని మానేయండంలా కాకుండా చిన్నతనం నుంచే పూర్తిగా శాఖాహారిగా ఉంది. ఓ ఇంటర్వ్యూలో అలియా మాట్లాడుతూ..తాను జంతు ప్రేమికురాలినని, తనకు జంతువులను చంపి తినడం ఇష్టం లేదని చెప్పింది. వెజిటేరియన్ డైట్ ఆరోగ్యకరమైనదని, పర్యావరణానికి మంచిదని తాను నమ్ముతానని అలియా చెప్పారు.

అలియా భట్ కు ఇష్టమైన ఫుడ్ బీట్ రూట్ సలాడ్. బీట్‌రూట్ తక్కువ కేలరీలు,పోషకాలను కలిగి ఉంటుంది. జీర్ణక్రియను మెరుగుపరచడానికి ఉపయోగపడుతుంది, ఆకలిని తగ్గిస్తుంది. తద్వారా ఇది బరువు తగ్గడానికి దోహదం చేస్తుంది. బీట్ రూట్ సలాడ్ ని మీరు కూడా మీ ఇంట్లో తయారు చేయాలనుకుంటున్నారా? అయితే దీని తయారీకి కావాల్సిన పదార్థాలు, తయారీ విధానం ఇక్కడ చూడండి.

బీట్ రూట్ సలాడ్ తయారీకి కావాల్సిన పదార్థాలు -1 బీట్‌రూట్ (ఉడికించి తురిమినది) -1 కప్పు పెరుగు -బ్లాక్ పెప్పర్ -1 టీస్పూన్ చాట్ మసాలా -చిటికెడు కొత్తిమీర తరుగు. -1/4 టేబుల్ స్పూన్ ఆలివ్ ఆయిల్ -ఆవాలు -జీలకర్ర -ఇంగువ -కరివేపాకు బీట్‌రూట్ సలాడ్ తయారీ విధానం -ముందుగా బీట్ రూట్ పైన చెక్కు తీసేసి దాన్ని తరుముకోవాలి. అందులో పెరుగు వేసి బాగా కలపండి. ఇందులోనే బ్లాక్ పెప్పర్, చాట్ మసాలా, కొత్తిమీర తరుగు, ఉప్పు వేసి చెంచాతో కలపాలి. -ఇప్పుడు స్టవ్ మీద పాన్ పెట్టి ఆయిల్ వేసి ఆవాలు,జీలకర్ర వేడి చేయాలి. వేడిని తగ్గించి ఇంగువ వేసి, తర్వాత కరివేపాకు వేసి కలపాలి. -ఇప్పుడు పాన్‌లోని ఈ మొత్తం ఈ మిశ్రమాన్ని పెరుగు,బీట్ రూట్ మిశ్రమంలో వేయండి. మళ్లీ బాగా కలపాలి. బీట్‌రూట్ సలాడ్ రెడీ.

# సినిమా న్యూస్




## బాలకృష్ణ మూవీలో స్వింగ్ జరా సర్‌ప్రైజ్...!



నందమూరి బాలకృష్ణ గత రెండు మూడు సంవత్సరాలుగా ఫుల్ ఫామ్‌లో ఉన్నారు. ఆయన నుంచి వచ్చిన సినిమా మినిమం గ్యారెంటీ అన్నట్లుగా ఉంటుంది అని అభిమానులు చాలా ఆనందంగా కామెంట్స్ చేస్తూ ఉన్నారు. బాలకృష్ణ గత చిత్రం డాకు మహారాజ్ కి మంచి స్పందన వచ్చింది. ఆ సమయంలో ఉన్న పరిస్థితుల కారణంగా సినిమా ఆశించిన స్థాయిలో వసూళ్లు నమోదు చేయలేక పోయింది. కానీ 2025 కి మంచి స్టార్టింగ్‌ను డాకు మహారాజ్ ఇచ్చిందని, కచ్చితంగా ఫ్యాన్స్ మూవీ అంటూ ఆ సినిమా గురించి రిపోర్ట్ వచ్చింది. 2025లోనే అఖండ 2 సినిమాతో బాలకృష్ణ రాబోతున్నాడు. అనుకోని కారణాల వల్ల ఆలస్యం అవుతూ వచ్చిన డాకు మహారాజ్ సినిమాను డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు. ఇప్పటికే ప్రమోషన్ కార్యక్రమాలు మొదలు పెట్టిన విషయం తెల్సిందే. మరో వైపు బాలకృష్ణ తన తదుపరి సినిమాకు సంబంధించి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం జరిగింది. తనకు హిట్ ఇచ్చిన దర్శకుడు గోపీచంద్ మలినేని దర్శకత్వంలో బాలకృష్ణ తదుపరి సినిమాకు రెడీ అవుతున్నాడు. అఖండ 2 సినిమా ప్రమోషన్ కార్యక్రమాలు పూర్తయిన తర్వాత పూర్తి స్థాయిలో ఆ సినిమాను ప్రారంభించాలని భావిస్తున్నారు. ఇప్పటికే కొన్ని కీలక సన్నివేశాల చిత్రీకరణ జరిగినట్లు సమాచారం అందుతోంది. ఇటీవల సినిమా గురించి అధికారిక ప్రకటన రావడంతో అభిమానులు ఫుల్ ఖుషీగా ఉన్నారు.

బాలకృష్ణను జనాలు ఎలాగైతే చూడాలి అనుకుంటారో గోపీచంద్ మలినేని అలాగే చూపిస్తాడు అనే నమ్మకం ఫ్యాన్స్ వ్యక్తం చేస్తున్నారు. ఈసారి ఒక పీరియాడిక్ మూవీ అని, చారిత్రాత్మక మూవీ అంటూ వార్తలు వస్తున్నాయి. ఇప్పటి వరకు మేకర్స్ నుంచి ఆ విషయమై ఎలాంటి క్లారిటీ మాత్రం రాలేదు. ఇటీవలే బాలకృష్ణ, గోపీచంద్ మలినేని కాంబోలో రూపొందుతున్న సినిమాలో నయనతార రాణి పాత్రలో కనిపించబోతుంది అంటూ ప్రకటన వచ్చింది. బాలకృష్ణతో మరోసారి నయనతార సినిమా చేసేందుకు సైన్ చేయడంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో ఈసినిమాకోసం తమన్నాతో సంప్రదింపులు జరుపు తున్నారనే వార్తలు వస్తున్నాయి. బాలయ్య సినిమాలో మాస్ ఆడియన్స్ కోసం ఐటెం సాంగ్‌ను పెట్టడం చాలా కామన్ విషయం. ఇప్పుడు బాలయ్య, గోపీచంద్ కాంబో మూవీలో వచ్చే ఐటెం సాంగ్ లో తమన్నాను నటింపజేసే విధంగా చర్చలు నడుస్తున్నాయట. ఈ మధ్య కాలంలో తమన్నా ఐటెం సాంగ్స్‌కి మంచి స్పందన లభిస్తోంది. ముఖ్యం గా ఆమె నర్తించిన ఐటెం సాంగ్స్ ఉన్న సినిమాలు భారీ విజయాన్ని సొంతం చేసుకుంటున్నాయి. అందుకే బాలయ్య 111 సినిమాలో ఐటెం సాంగ్‌కు ఆమెను ఎంపిక చేస్తారని తెలుస్తోంది. గతంలో ఎన్టీఆర్ మూవీ జై లవకుశ లో స్వింగ్ జరా అంటూ తమన్నా చేసిన సందడి అంతా ఇంతా కాదు. ఆ మధ్య జైలర్ సినిమాలో ఈమె కావాలా అంటూ చేసిన డాన్స్ ను ఇంకా కూడా ప్రేక్షకులు గుర్తు చేసుకుంటూనే ఉన్నారు. ఇంకా స్త్రీ 2, అరణ్మయి 4, అల్లుడు శ్రీను, కేజీఎఫ్ ఇలా పలు సినిమాల్లో తమన్నా ఐటెం సాంగ్ చాలా స్పెషల్‌గా నిలిచింది. ఇతర భాషల సినిమాలు, సిరీస్‌లతో బిజీగా ఉన్న తమన్నా ఇప్పటి వరకు బాలకృష్ణతో స్క్రీన్ షేర్ చేసుకోలేదు. సీనియర్ హీరోలు అందరితో సినిమాలు చేసిన ఈమె ఇప్పుడు మొదటి సారి బాలకృష్ణతో స్టెప్స్ కి రెడీ అవుతోంది. ఈ సినిమా వచ్చే ఏడాది ద్వితీయార్థం ఆరంభంలోనే విడుదల చేసే విధంగా ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం అందుతోంది. బాలకృష్ణ, నయనతార హిట్ కాంబోగా పేరుంది, ఇక తమన్నా ఐటెం సాంగ్ తో మాస్ కి పిచ్చెక్కడం ఖాయం, గోపీచంద్ మలినేని వరుస హిట్స్ తో జోరు మీద ఉన్నాడు. కనుక బాలయ్య 111 సినిమా హిట్ ఖాయం అని అభిమానులు ధీమాతో ఉన్నారు.

## రామ్ తో రూమర్లు.. ఫుల్ క్లారిటీ ఇచ్చిన భాగ్యశ్రీ



హీరోయిన్ భాగ్యశ్రీ టాలీవుడ్ లో వరుసగా సినిమాలు చేస్తూ మంచి గుర్తింపు సంపాదించుకున్న విషయం తెలిసిందే. మిస్టర్ బచ్చన్, కింగ్ డమ్ సినిమాల తర్వాత రీసెంట్ గా కాంత మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన అమ్మడు.. ఇప్పటి వరకు సరైన హిట్ ను అందుకోలేదు. కానీ తన అందం, అభినయంతో అందరినీ ఫిదా చేసిందని చెప్పాలి. ఇప్పుడు ఆంధ్రా కింగ్ తాలుకా మూవీతో అదిరిపోయే హిట్ అందుకోవాలని చూస్తున్నారు భాగ్యశ్రీ. నవంబర్ 28వ తేదీన విడుదల కానున్న ఆ సినిమాలో రామ్ పోతినేని సరసన నటించిన ఆమె.. మరోసారి తన యాక్టింగ్ తో అలరించడం దాదాపు ఖాయమే. అదే సమయంలో ఆమె రిలేషన్ షిప్ గురించి కొద్ది రోజులుగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. రామ్ పోతినేని-భాగ్యశ్రీ బోర్సే మధ్య సమ్ థింగ్ సమ్ థింగ్ ఉందంటూ కొంతకాలంగా ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. ఆంధ్రా కింగ్ తాలూకా మూవీ షూటింగ్ టైమ్ లోనే ప్రేమలో పడ్డారని ప్రచారం జరుగుతోంది. కానీ అందులో నిజం అనేది ఎవరికీ తెలియకపోయినా.. రూమర్స్ మాత్రం సోషల్ మీడియాలో స్ప్రెడ్ అవుతూనే ఉన్నాయి. ఇప్పటికే ఆ విషయంపై పలుమార్లు పరోక్షంగా స్పందించిన భాగ్యశ్రీ బోర్సే.. ఇప్పుడు ఓ ఇంటర్వ్యూలో క్లారిటీ ఇచ్చారు. తాను, రామ్ మంచి ఫ్రెండ్స్ అని తెలిపారు. అంతేకాదు రామ్ ను తాను ఆరాధిస్తానని చెప్పారు. ఆయన చాలా మంచి యాక్టర్ అంటూ ప్రశంసలు కురిపించారు. సినిమా కోసం కష్టపడి పని చేస్తారని కొనియాడారు. ప్రస్తుతం భాగ్యశ్రీ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ గా మారగా.. రూమర్స్ కు క్లియర్ గా చెక్ పడినట్లయింది. అయితే రీసెంట్ గా మరో ఇంటర్వ్యూలో తాను ఎవరితో లవ్ లో లేనని తెలిపారు. అయితే కన్ఫర్మ్ గా లవ్ మ్యారేజ్ చేసుకుంటానని చెప్పారు. దీంతో ప్రేమలో లేకుండా లవ్ మ్యారేజ్ చేసుకుంటానని ఎలా చెబుతున్నారని హోస్ట్ అడిగారు. అప్పుడు తనకు ప్రేమ మీద విపరీతమైన విశ్వాసం ఉందని చెప్పిన భాగ్యశ్రీ.. ఎప్పటికైనా తనకు అర్థం చేసుకుని, నచ్చే వ్యక్తి జీవితంలోకి వస్తాడనే నమ్మకం ఉందని అన్నారు. అందుకే ప్రేమ వివాహం చేసుకోవాలని అనుకుంటున్నానని క్లారిటీ ఇచ్చారు. దీంతో ప్రేమ విషయం దాస్తున్నారని కొందరు నెటిజన్లు కామెంట్లు పెట్టారు. కానీ ఇప్పుడు ఆమె రిలేషన్ షిప్ వార్తలపై స్పష్టత ఇచ్చారు.

## పూరి సేతుపతి.. జెట్ స్పీడ్ లోనే..



ఈ రోజుల్లో ఒక సినిమా మొదలయిందంటే చాలు.. అది రిలీజ్ అయ్యేసరికి ఎన్నాళ్లు పడుతుందో చెప్పడం కష్టం. ఇక అది 'పాన్ ఇండియా' సినిమా అయితే మినిమమ్ రెండేళ్లు ఫిక్స్ అవ్వాల్సిందే. కానీ టాలీవుడ్ లో ఒక డైరెక్టర్ మాత్రం ఈ రూల్స్ కి అతీతం. ఆయనే డాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్. లైగర్, డబుల్ ఇస్మార్ట్ ఫలితాలు ఎలా ఉన్నా, ఆయన మేకింగ్ స్పీడ్ మాత్రం ఎప్పుడూ తగ్గదు. ఇప్పుడు విజయ్ సేతుపతి సినిమాతో అది మరోసారి ప్రూవ్ అయ్యింది. అసలు ఈ ప్రాజెక్ట్ ఎప్పుడు స్టార్ట్ అయ్యింది? ఎప్పుడు షూటింగ్ అయిపోయింది? అని జనాలు ఆశ్చర్యపోయేలా ప్లానింగ్ సాగింది. జూన్ నెలలో ఈ క్రేజీ కాంబినేషన్ సెట్స్ పైకి వెళ్లింది. కట్ చేస్తే.. నవంబర్ ఎండింగ్ కల్లా షూటింగ్ మొత్తం పూర్తయిపోయింది. కేవలం ఐదు నెలల్లో.. అదీ విజయ్ సేతుపతి లాంటి బిజీ పాన్ ఇండియా స్టార్ డేట్స్ ని పక్కాగా వాడుకుని సినిమాను ఫినిష్ చేయడం అంటే మామూలు విషయం కాదు. ప్రస్తుతం మన ఇండస్ట్రీలో స్టార్ హీరోల సినిమాలు ఏళ్ల తరబడి షూటింగ్ జరుపుకుంటున్నాయి. పుష్ప, గేమ్ చేంజర్, దేవర లాంటి సినిమాలు ఎంత టైం తీసుకున్నాయో చూస్తున్నాం. ఇలాంటి టైమ్ లో పూరీ జగన్నాథ్ జూన్ నుంచి నవంబర్ లోపు ఒక భారీ యాక్షన్ ఎంటర్టైనర్ ను చుట్టేయడం నిజంగా గ్రేట్ అనే చెప్పాలి. బడ్జెట్ కంట్రోల్ లో ఉండాలన్నా, హీరోల కాల్షీట్స్ వేస్ట్ కాకూడదన్నా ఈ స్పీడ్ చాలా ముఖ్యం. ఈ సినిమా షూటింగ్ చివరి రోజు సెట్స్ లో ఎమోషనల్ సీన్స్ కనిపించాయి. నిర్మాత ఛార్మి వీడియో కాల్ చేసి మాట్లాడగా.. "పూరీ గారిని మిస్ అవుతాను" అంటూ విజయ్ సేతుపతి ఎమోషనల్ అయ్యారు. కేవలం ఐదు నెలలే అయినా, వీరి మధ్య బాండింగ్ ఎంత స్ట్రాంగ్ గా ఏర్పడిందో దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు. పూరీ కూడా సేతుపతితో వర్క్ చేయడం హ్యాపీగా ఉందని చెప్పారు. దీన్ని బట్టి అవుట్ పుట్ కూడా అంతే పర్ఫెక్ట్ గా వచ్చి ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఇక ఈ సినిమాలో కేవలం విజయ్ సేతుపతి మాత్రమే కాదు.. సీనియర్ నటి టబు, దునియా విజయ్, హీరోయిన్ గా సంయుక్త మీనన్ వంటి భారీ తారాగణం ఉంది. ఇంతమంది ఆర్టిస్టుల డేట్స్ ని మేనేజ్ చేస్తూ, అనుకున్న టైమ్ కి గుమ్మడికాయ కొట్టడం పూరీ మార్క్ స్క్రీన్ ప్లేకి నిదర్శనం.

## అంబానీ పెళ్లిలో రిహానా.. మంతెన పెళ్లిలో జెలో



ప్రపంచ కుభేరుడు ముఖేష్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీ పెళ్లిలో పాప్ స్టార్ రిహానా సందడి గురించి తెలిసిందే. రిహానా మూడురోజుల పాటు ప్రత్యేక ప్రదర్శనలతో అహూతులను రంజింపజేసింది. తనతో పాటు ఒక ఫ్లైయింగ్ హౌస్‌ని వెంట తీసుకు వచ్చిందని జోక్ చేసారు. తన దుస్తులు, ఆభరణాలు సహా తన టీమ్ తో రిహానా ఏకంగా ఒక విమానానికి సరిపడాసరంజామా తీసుకు వచ్చింది. అంబానీ వేడుకల్లో బాలీవుడ్ సెలబ్రిటీలతో కలిసి రిహానా చేసిన సందడి అంతా ఇంతా కాదు. ఇప్పుడు అంబానీ పెళ్లి తర్వాత మళ్లీ అదే రేంజులో సాగుతున్న మరో భారతీయ పెళ్లి కోసం ఏకంగా పాప్ స్టార్ జెన్నిఫర్ లోపేజ్ (జెలో) అమెరికా నుంచి దిగి వచ్చింది. ఒర్లాండోకు చెందిన బిలియనీర్, ఇంజెనస్ ఫార్మాస్యూటికల్స్ సీఈవో అయిన రామరాజు మంతెన కుమార్తె నేత్ర మంతెన - సూపర్ ఆర్డర్ సహ వ్యవస్థాపకుడు వంశీ గదిరాజుల పెళ్లిలో జెలో అదిరిపోయే ప్రదర్శనలతో ఆకట్టుకుంది. అమెరికన్ గాయని-నటి జెన్నిఫర్ లోపెజ్ రాజస్థాన్‌లోని ఉదయపూర్ లో నవంబర్ 22నఅడుగుపెట్టారు. ఆదివారంనాడు తనకచేరీతో అతిథులను అలరించింది. జెలో తన చార్ట్ బస్టర్ పాటల్లో కొన్నిటిని వేదికపై ప్రదర్శించింది. ఆన్ ది ఫ్లోర్, ఐంట్ యువర్ మామా, గెట్ రైట్ వంటి అత్యంత ప్రజాదరణ పొందిన పాటలలో కొన్నింటిని జెన్నిఫర్ లోపేజ్ ప్రదర్శించింది. ఈ వీడియోలు ప్రస్తుతం ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతున్నాయి. ఇక 56 ఏళ్ల వయసులోను జెలో స్పీడ్, ఎనర్జీలో ఎక్కడా తగ్గలేదు. జెలో బికినీ తరహా డిజైనర్ సూట్ లో వేదికపై రక్తి కట్టించింది.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com